సూర్య దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం | 11 | జనవరి | 2025 | పేజీలు : 22



## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన అల్లం బాల కిషోర్




3 లో





## ముఖ్యమంత్రి నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి జిల్లా కలెక్టర్లు

సూర్య బ్యూరో, జనవరి 10 మేజర్ న్యూస్ సూర్య: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి జిల్లా కలెక్టర్లు.









# ఇల... వైకుంఠ నగరిలో
# ముక్కోటి మొక్కులు

### భక్తి శ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 10, మేజర్ న్యూస్, ఓం నమో నారాయణాయ నమ: ... ఓం శ్రీనివాసాయ నమ: .. భక్తుల దైవ నామస్మరణలతో ఆలయాలు మార్మోగాయి. శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. శ్రీమన్నారాయణుడిని దర్శించుకుని పులికించి పోయారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని ఆలయాలు గోవింద నామస్మరణతో

మిగతా 2లో..





## కేసముద్రం కు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు

### సీఎం,వేం,ఎమ్మెల్యే,ఎంపీ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసిన మార్కెట్ చైర్మెన్ గంట సంజీవరెడ్డి



2 లో



2 లో

వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల

### ఇల....వైకుంఠ నగరిలో

# ముక్కోటి మొక్కులు



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 10, మేజర్ న్యూస్: ఓం నమో నారాయణాయ నమ: ... ఓం శ్రీనివాసాయ నమ.. భక్తుల దైవ నామస్మరణలతో ఆలయాలు మార్మోగాయి. శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. శ్రీమన్నారాయణుడిని దర్శించుకుని పులికించిపోయారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని ఆలయాలు గోవింద నామస్మరణతో మార్మోగాయి. నారాయణుడు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయాలను వివిధ రకాల పూలతో ముస్తాబు చేశారు. పలు ఆలయాల్లో వివిధ రూపాల్లో స్వామి వారు దర్శనం ఇచ్చారు. శుక్రవారం వేకువజామున మూడు గంటల నుండే దర్శనాలు ప్రారంభం కాగా స్వామి వారి ద్వార దర్శనం కోసం ఆలయాల వద్ద భక్తులు క్యూ కట్టారు. గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు , అభిషేకాలు చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా నిర్వాహకులు ఆలయాలను పూలు, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.

## జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా శ్రీదేవి ఎన్నిక



చిట్యాల, జనవరి 10 మేజర్ న్యూస్: మండల కేంద్రానికి చెందిన గుమ్మడి శ్రీదేవి రెండవ సారి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమితులైనారు. శ్రీదేవి మార్కెట్ కమిటీ చైర్మన్ గా పని చేస్తూ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మహిళా సమస్యల పైన కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాల నమోదులో కృషి చేసినందుకు ఆమెను రెండవ సారి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలుగా పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు సునీతరావు నియమించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు నుంచి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలుగా నియమక పత్రాన్ని అందుకున్నారు. తన నియామకానికి కృషి చేసిన ఐటీ శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, నాకు సహకరించిన పెద్దలందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## కేసముద్రం కు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూర్ర

కేసముద్రం,జనవరి 10, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం మార్కెట్ ఆవరణలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి కేసముద్రం కు పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎం సలహాదారులు (ప్రభుత్వ వ్యవహారాలు), ఎమ్మెల్యే మురళి నాయక్, పోరిక బలరాం నాయక్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు రావుల మురళి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ ఎంపీపీ కదిరే సురేందర్,వేముల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంత రావు, దామరకొండ ప్రవీణ్ కుమార్,మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, మూల భూలోక్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, ఎండీ తజొద్దీన్, రామచంద్రు, కాటం రామ్ రెడ్డి,కనుకూల రాంబాబు , కుమార్, శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, హరి కృష్ణ, అరున్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

### వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్న

# వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల



కాజీపేట డిసెంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని మడికొండ గ్రామంలో కొలువై ఉన్న స్వయంభు శ్రీ





మెట్టు రామలింగేశ్వర స్వామి వారిని, శ్రీ రాముల వారి దేవాలయంలో కొలువై ఉన్న సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వారిని, అనంత పద్మనాభ స్వామి వారిని వైకుంఠ ఏకాదశి పర్వదినాన వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు , కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి లు దర్శించుకున్నారు. తొలుత ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే, చైర్మన్ ను వేద మంత్రాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అనంతరం మెట్టు రామలింగేశ్వరుడికి అతిధుల చేత ప్రత్యేక తలు అభిషేకాలు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందించిన వేద పండితులు. అనంతరం ఎమ్మెల్యే, చైర్మన్ కు అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలను అందజేసి ఆశీర్వచనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్టుగుట్ట ఆలయ చైర్మన్ పైడిపాల రఘు చందర్, డైరెక్టర్లు, ఆలయ ఈవో శేషభారతి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామిలను వెంటనే అమలు చేయాలి



**బిజేపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహశీల్దార్ కు మెమోరాండం**

పరకాల, జనవరి 10, మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామిలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బిజేపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పరకాల తహశీల్దార్ కు మెమెరాండం అందచేశారు. ఈ సందర్భంగా బిజేపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, పరకాల పట్టణ అధ్యక్షులు ఆకుల రాంబాబులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఎటువంటి అంక్షాలు లేకుండా 2 లక్షల రూపాయల వ్యవసాయ రుణ మాఫీ ని అధికారంలోకి రాగానే అమలు చేస్తామని చెప్పి సంవత్సర పాలన పూర్తైన నేటికి 50 శాతం మంది రైతులు మాఫీ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి రావడం విచారకరమన్నారు. రైతు భరోసా పేరుతో ఎకరాకు ఖరాప్, రబీ కలుపుకొని 15వేలు ఇస్తామని మ్యానిఫెస్టోలో పేర్కొని నేటి వరకు ఖరీప్ కు విడుదల చేయాల్సిన పెట్టుబడి సాయాన్ని విడుదల చేయాలేదని తక్షణమే రైతు భరోసా ఎకరాకు 15వేలు వెంటనే విడుదల చేయాలని , రైతు భరోసా ను కౌలు రైతులకు కూడా వర్తింప చేయాలన్నారు.

ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో వెంటనే అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాచం గురుప్రసాద్, ఆర్ పి జయంత్ లాల్, మార్త బిక్షపతి, గాజుల నిరంజన్, పాలకుర్తి తిరుపతి, భాస్కరాచారి, బాబు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన అల్లం బాల కిషోర్ రెడ్డి



గీసుగొండ జనవరి 10 మేజర్ న్యూస్ (సూర్య) సంచలన కథనాలతో తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రజాదరణ పొందుతున్న సూర్య దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను పారిశ్రామిక వెత్త,కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి,వీరగోని రాజ్ కుమార్ లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు ఉంటాయని,ఈ సందర్భంగా సూర్య దినపత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో సూర్య దినపత్రిక రిపోర్టర్ విష్ణు చందర్,మాజీ సర్పంచ్ లు గోనె మల్లా రెడ్డి,దౌడు బాబు,ఖో ఖో ఆర్గనైజింగ్ సెక్రటరీ కోట రాంబాబు,పొగాకు భిక్షపతి ,గడ్డమీది కుమారస్వామి, బండారి నరేందర్,దౌడు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

### రెండో రోజు కొనసాగుతున్న

## రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడలు

### క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపిన టోర్నమెంట్ చైర్మన్ అల్లం బాలకిషోర్ రెడ్డి



గీసుగొండ జనవరి 10 మేజర్ న్యూస్(సూర్య) : మండల కేంద్రంలో జరుగుతున్న ఖో ఖో రాష్ట్ర స్థాయి క్రీడలు రెండో రోజు హోరా హోరీగా కొనసాగుతున్నాయి. టోర్నమెంట్ చైర్మన్, సమాజ సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడారంగంలో యువత ప్రతిభ కనబరచాలని,విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు.క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని,ఓటమి చెందిన క్రీడాకారులు నిరుత్సాహానికి గురికాకుండా గెలుపొందేందుకు కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు,టోర్నమెంట్ కన్వీనర్ వీరగోని రాజ్ కుమార్,మాజీ సర్పంచ్ లు గోనె మల్లా రెడ్డి,దౌడు బాబు,ఖో ఖో ఆర్గనైజింగ్ సెక్రటరీ కోట రాంబాబు,తహసిల్దార్ రియాజుద్దీన్, పొగాకు భిక్షపతి,గడ్డమీది కుమారస్వామి, బండారి నరేందర్,దౌడు సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# కోటగుళ్ళ కు... ముక్కోటి శోభ

### స్వామివారికి ప్రత్యేక పూజలు

### పట్టు వస్త్రాలను బహుకరించిన హైదరాబాద్ వాస్తవ్యులు

### వెంకటేశ్వరుని నామాలరూపంలో గణపేశ్వరుని అలంకరణ



గణపురం జనవరి 10 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు ముక్కోటి ఏకాదశి శోభ సంతరించుకుంది. ధనుర్మాసం సందర్భంగా ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి నందీశ్వరుని పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా హైదరాబాద్ కు చెందిన వి సుధా కనకదుర్గ వరప్రసాద్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా స్వామివారిని వెంకటేశ్వర స్వామి నామాల రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.





# ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

### భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

### భద్రతా మాసోత్సవం పోస్టర్ ల ఆవిష్కరణ



గణపురంరూరల్, జనవరి 10 మేజర్ న్యూస్ సూర్య: ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం చెల్పూర్ లోని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్పీ కిరణ్ ఖరే హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆర్ టి ఓ కార్యాలయంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం పోస్టర్ను అధికారులతో కలిసి ఆవిష్కరించడంతో పాటు కంటి వైద్య పరీక్ష శిబిరాన్ని శుక్రవారం ఎస్పీ కిరణ్ ఖరే ప్రారంభించగా, వంద మంది డ్రైవర్లు సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ రహదారి భద్రత కోసం అధికారులు కృషి చేయాలని, ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. నేటి నుంచి ఈనెల 31 వరకు రహదారి భద్రత మాసోఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. రోడ్డు ప్రమాదకు గల కారణాలు డ్రైవర్లకు దృష్టిలోపం ఉండడం కూడా ఒకటని, చాలామంది డ్రైవర్లకు అవగాహన లేక కంటి పరీక్షలు చేయించుకోరని, దాంతో వారికి దృష్టిలోపం ఉన్న విషయం వారికే తెలియదనీ అన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన రోడ్డు రవాణా శాఖ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో హెవీ డ్రైవర్లకు, పాఠశాల, కళాశాల డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని మహమ్మద్, చిట్యాల సిఐ మల్లేష్, ఆర్ టి ఓ ఏవో శ్రీనివాస్, ఆప్తమాలజిస్ట్ రవికుమార్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్, ఏ ఎం బి ఐలు సుందర్ లాల్, శ్రీనివాస్, ఆర్ టి వో కార్యాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





# కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం

## రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్

మహదేవపూర్ జనవరి 10 మేజర్ న్యూస్ సూర్య: మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరంలో మే నెలలో నిర్వహించే సరస్వతి పుష్కరాలు,మహా కుంబాబి షేకం, ఆలయ అభివృద్ధి పనులపై శుక్రవారం లైన్ డిపార్ట్ మెంట్ అధికారులతో రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. శుక్రవారం తన కుటుంబ సభ్యులతో కలిసి కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఈఓ కార్యాలయంలో ఏర్పాట్లు పై సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పుష్కరాలు విజయవంతానికి అన్ని శాఖల అధికారులు







సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఫిబ్రవరి 7వతేది నుండి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు మహా కుంబాబి శేఖం నిర్వహించడం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుండి , ఇతర జిల్లాల నుండి సుమారు రోజుకు 50 వేల మందికి పైగా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉంటుందని వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని వన్ వే రూట్ ఏర్పాటు చేసి సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. . పంచాయితీ రాజ్ శాఖ ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని, జన సందోహం ఉండే చోట చలువ పందిళ్ళు, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థల సహాయం తీసుకోవాలని సూచించారు.నేషనల్ హైవే పై కుదురుపల్లి బ్రిడ్జి దగ్గర రోడ్డు వైడనింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, దేవాలయ ఈఓ మారుతి తదితరులు పాల్గొన్నారు.

---




## మహిళల చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించిన జిల్లా సఖి కేంద్రం

ఏటూరునాగారం. జనవరి 10 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయం ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న ఎస్బిఐ ఆర్సిటీ బ్యూటిషన్ నేర్చుకుంటున్న మహిళలకు శుక్రవారం రోజున జిల్లా సఖి కేంద్రం వారు మహిళల చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతిరోజు ఏదో ఒకచోట బాలికలు, స్త్రీలు ఎదుర్కొంటున్న వివిధ రకాల హింసల నుండి రక్షణ కల్పించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన కేంద్రమే సఖి కేంద్రం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పారామెడికల్ వర్కర్ వి రాధ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో స్త్రీలు, బాలికలు ఎదుర్కొంటున్న వివిధ రకాల వేధింపులు, గృహహింసల నుండి రక్షణ కల్పించడానికి అన్ని సహాయ సహకారాలు అందించడానికి సఖి సెంటర్ కృషి చేస్తుందని, గృహహింస పని చేసే చోట లైంగిక వేధింపులు, స్త్రీలు పిల్లల అక్రమ రవాణా, అత్యాచారాలు అవసరమైన అంటే సహాయ సహకారాలు ఒకే చోట అందించడం సఖి సెంటర్ ప్రత్యేకత అని వారు అన్నారు. ఈ సేవలన్నింటిని అందించడానికి సఖి సెంటర్లో పూర్తి స్థాయి నైపుణ్యం కలిగిన సిబ్బంది 24 గంటలు ఏడు రోజులు అందుబాటులో ఉంటారని అన్నారు. సఖి లీగల్ కౌన్సిలర్ కే ప్రణయ ప్రసాద్ మాట్లాడుతూ ఒకసారి బాధిత స్త్రీ సఖి సెంటర్ కు వస్తే అన్ని వేళలో ఆమెకు తోడుగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి శిరీష, జి కల్పన, ఎస్బిఐ ఆర్సిటీ కోఆర్డినేటర్ పరికి కిషోర్, బ్యూటిషన్ టీచర్ సరిత, బ్యూటిషన్ నేర్చుకుంటున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం




కమలాపూర్ జనవరి 10 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. దాదాపు 160 మంది ఈ మెగా హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకున్నారు. ఈ వైద్య శిబిరంలో రక్త పరీక్షలు, హెచ్ఐవి, ఎయిడ్స్ , సిఫిలిస్, హెపటైటిస్ బి, షుగర్, బిపి వంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిబి జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ ఆరోగ్య స్థితిగతులపై పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజల కోసం ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరాలు ఎక్కడ నిర్వహించిన ప్రజలు తప్పకుండా పాల్గొని వారి యొక్క ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలన్నారు. మానసిక ఆరోగ్యపరమైన కౌన్సిలింగ్ అలాగే సుఖ లైంగిక వ్యాధుల పట్ల ట్రీట్మెంట్ సమస్యల కోసం సంపూర్ణ సురక్ష కేంద్రమును సంప్రదించాలని కోరారు. అనంతరం సంపూర్ణ సురక్ష కేంద్రం




కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీబీ హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ ఇక్బాల్ పాషా, కమలాపూర్ పిహెచ్సి ఇన్చార్జి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ కార్తీక్, డాక్టర్ అఖిల్, ఐ సి టి సి కౌన్సిలర్ రాపర్తి సురేష్, గోవర్ధన్, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రమౌళి, పిహెచ్సి టీవీ సెంటర్ కోఆర్డినేటర్ లు సుధాకర్, కిరణ్, నాగేష్, విజయ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు

**- ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న ముగ్గులు**

**- ఎండను సైతం లెక్కచేయని మహిళలు**

**- ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి, రిటైర్డ్ డి.ఎస్.పి సంజీవరావు, సీఐ హరికృష్ణ**



కమలాపూర్ జనవరి 10 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ బస్టాండ్ ఆవరణలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పుల్ల ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గులు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి, రిటైర్డ్ డిఎస్పి పుల్లా సంజీవరావు హాజరయ్యారు. ఈ ముగ్గుల పోటీలో మొత్తం 47 మంది పాల్గొనగా మొదటి విజేతగా నందికొండ అనుష, ద్వితీయ విజేతగా పుల్ల హేమలత, తృతీయ విజేతగా మౌటం లావణ్య నిలిచారు. మొదటి విజేతగా నిలిచిన అనూష కు పదివేల రూపాయల విలువ గల పట్టుచీర, ద్వితీయ విజేతగా నిలిచిన పుల్ల హేమలత కు ఐదు వేల రూపాయల విలువ గల పట్టుచీర, తృతీయ విజేతగా నిలిచిన లావణ్య కు 3000 రూపాయల విలువ గల పట్టు చీరలను మాజీ ఎమ్మెల్సీ పుల్ల పద్మావతి చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ పుల్ల పద్మావతి మాట్లాడుతూ పోటీలలో గెలుపు ఓటములు సమానమేనని బహుమతులు రానివారు నిరాశ పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ పోటీలలో పాల్గొనడమే గొప్ప విషయం అన్నారు. అందరు ఈ ముగ్గుల పోటీలలో పాల్గొని ప్రేక్షకులను ఆకట్టుకునేలా చేశారని కొనియాడారు. ఈ ముగ్గుల పోటీలకు ఇంతమంది వస్తారని ఊహించలేదన్నారు. ఈ కంప్యూటర్ యుగంలో సంస్కృతి సంప్రదాయాలను మర్చిపోతున్న రోజుల్లో పుల్ల ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అందరూ ఒకచోట చేరి ముగ్గులు వేస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ హరికృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి, డాక్టర్ పుల్ల శ్రీనివాస్, పుల్ల కొమరయ్య, పుల్ల హెడ్వార్డ్,పుల్ల సుధాకర్,పుల్ల యోసేబు, పుల్ల శంకర్,పుల్ల శ్రీనివాస్, పుల్ల వినోద్ కుమార్, పుల్ల శోభన్ బాబు, పుల్ల ఐలయ్య, పుల్ల పున్నం చందర్, పుల్ల కుమారస్వామి, పుల్ల నవీన్, పుల్ల రాజేష్, పుల్ల శ్రీకాంత్, పుల్ల వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.



ఈ ముగ్గుల పోటీలలో పాల్గొనడం సంతోషంగా ఉంది. కచ్చితంగా నేను ముగ్గుల పోటీ లో పాల్గొనాలి అనుకున్నాను. గర్భంలో బిడ్డ ఆడ బిడ్డ అని తెలియగానే అబార్షన్ చేయిస్తున్నారు. అలాంటి వారికి సమాధానం ఇవ్వడానికి ఈ ముగ్గుల పోటీ నాకు సరైన వేదక అనుకున్నాను. గర్భంలో ఉన్న ఆడ బిడ్డ అంటుంది నేను బయటకు వస్తే ఒక డాక్టర్ ని,లాయర్ ని,టీచర్ ని,పోలీస్ ని అవుతాను అని వేడుకుంటుంది. కడుపులో ఆడ బిడ్డ ను కడుపులోనే తుంచి వేయొద్దు అని ఈవిధంగా సమాజానికి సందేశం ఇవ్వాలి అనుకున్నాను. –పిట్టల శ్రీ విద్య



ప్రస్తుతం ఈ సమాజంలో మనిషి చనిపోగానే తీసుకువెళ్ళి దహనం చేస్తున్నారు. అన్ని దానల్లోకెల్ల అవయవదానం గొప్పది అని నేను భావిస్తాను. ఒక మనిషి చనిపోయిన వారిలోని అవయవాలు సరిగా ఉంటే అవి అవసరమైన వారికి ఎంతగానో ఉపయోగపడతాయి వారికి జీవం పోసినవారం అవుతాం. కాబట్టి ప్రతి ఒక్కరూ అవయవదానం చేయడం కోసం ముందుకు రావాలనే ఉద్దేశంతో నా ముగ్గుతో ఈ సమాజానికి తెలియపరచడం కోసం ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్నాను.

– బైరీ కావేరి




ప్రస్తుతం ఈ సమాజంలో ఆడపిల్లకు రక్షణ లేకుండా పోయింది. విద్య నేర్చుకునే సమయంలో ఈవిటీజింగ్,యాసిడ్ దాడులు,అత్యాచారాలు జరుగుతుండగా,పెళ్లి అయిన తర్వాత వరకట్న వేధింపులకు గురవుతుంది. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా కట్టడి చేయాలని ఈ ముగ్గుల పోటీ ద్వారా నా వంతు బాధ్యతగా ప్రభుత్వానికి తెలియజేశాను.

–అకినపెల్లి బ్లెస్సి



## రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

శాయంపేట, జనవరి 10, ( సూర్య న్యూస్) : జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా మండలంలోని గ్రామంలో పోలీసు వారి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జక్కుల పరమేష్ ప్రజలను ఉద్దేశించి రోడ్లపై వెళ్లేటప్పుడు, వాహనాలు నడుపుతున్నప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, 18 సంవత్సరాల లో పిల్లలకు తల్లిదండ్రులను వాహనాలను ఇవ్వవద్దని, చిన్నపిల్లలు వాహనాలు నడపడం వల్ల వచ్చే సమస్యలను గురించి వివరించారు. మోటార్ సైకిల్ నడిపే వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భాజాపా మండల అధ్యక్షునిగా బండి శ్రీనివాస్



రేగొండ, జనవరి 10,మేజర్ న్యూస్ (సూర్య): భాజపా నూతన మండల అధ్యక్షునిగా మండలంలోని దుంపిల్లపల్లి గ్రామానికి చెందిన బండి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బండి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తన పై నమ్మకం ఉంచి తన ఎన్నికకు సహకరించిన నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిశిధర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెన్నంపల్లి పాపయ్య,బిజెపి ఎన్నికల విభాగం రాష్ట్ర అధికారి లక్ష్మణ నారాయణ,జిల్లా అధికారి కౌడగంటి రమేష్,మండల ఇన్చార్జి నాగపురి రాజమౌళి,మాజీ మండల అధ్యక్షు డు తిరుపతి రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా జెండా ఎగిరే విధంగా కృషి చేస్తానని, అలాగే కార్యకర్తలు



దీనికి సహకరించాలని కోరారు.రాష్ట్ర నాయకుల సూచనల మేరకు మండల ప్రజలను కలుపుకుంటూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పొలసాని తిరుపతిరావు,గన్ రెడ్డి లింగారెడ్డి,దయ్యాల కిరణ్,సుంకరి మనోహర్,సత్తెనపల్లి శ్రీధర్, శ్రీరాముల సంతోష్,గుర్రం రమేష్, నూతి శంకర్,కేతిరి రాజిరెడ్డి, తోట రమేష్,నీరటి రంజిత్, తదితరులు పాల్గొన్నారు.




## ఖోఖో టోర్నమెంట్ నేషనల్ లెవెల్ లో ఉంది

### జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పుల్లూరు శ్రీనివాస్ గౌడ్

గీసుగొండ జనవరి 10 మేజర్ న్యూస్ (సూర్య): గీసుగొండలో రెండ రోజు జరుగుతున్న 57వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖోఖో సీనియర్ టోర్నమెంట్ ను వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్,ఎస్సార్ యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ సందర్శించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఇంటర్నేషనల్ లెవల్ లో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఖో ఖో అసోసియన్ ను ప్రశంసించారు.రెండవరోజు ఆదిలాబాద్,రంగారెడ్డి జిల్లా జట్ల మధ్య హోరాహోరీగా జరుగుతున్న ఖోఖో మ్యాచ్ ను ఆయన వీక్షించారు. కార్యక్రమంలో పీజీహెచ్ఎం ఆర్.బిక్షపతి,జాతీయ ఖో ఖో క్రీడాకారిణి, వరంగల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ స్వప్న, వరంగల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ సహాయ కార్యదర్శి కోట రాం బాబు, సీనియర్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు చెన్నబోయిన రామదాసు,గుండేటి రవీందర్ గౌడ్, శంకరయ్య పాల్గొన్నారు

## విస్డం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



పర్వతగిరి ( జనవరి 10) సూర్యా న్యూస్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విస్డం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను జరుపుకున్నారు. దీనిలో భాగంగా తెలుగు ప్రజలు జరుపుకునే పండుగ లలో సంక్రాంతి పండుగ అతి ముఖ్యమైనదని, పండుగ ప్రాముఖ్యత ను, విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుమాండ్ల దేవేందర్ వివరించారు. పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు రంగవల్లి మరియు డ్రాయింగ్ పోటీలను నిర్వహించి, మొదటి ద్వితీయ, త్రుతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు మరియు పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. విద్యార్థినిలు వివిధ రకాలైన రంగులతో, గొబ్బెమ్మలతో సంక్రాంతి విశిష్టతను తెలిపే ముగ్గులు వేయడం ఆకట్టుకుంది,పిల్లలు హరిదాసు వేషధారణతో అలరించారు. ఈ వేడుకలలో పాఠశాల డైరెక్టర్ సుధాకర్, శ్రీనివాస్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

పర్వతగిరి (జనవరి 10) సూర్య న్యూస్ : రామకృష్ణ సేవా సమితి కార్యదర్శి వేణుగోపాల్ నేటి యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని పర్వతగిరి రామకృష్ణ సేవా సమితి కార్యదర్శి చిదురాల వేణుగోపాల్ అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి హైస్కూల్లో జాతీయ యువజన దినోత్సవం (స్వామి వివేకానంద జయంతి) సందర్భంగా శుక్రవారం వివిధ హై స్కూల్ పాఠశాలల స్టూడెంట్ లకు భారత జాతికి నా హితవు అనే అంశంపై పరీక్ష నిర్వహించారు. గురువారం మండలంలోని పది పాఠశాలల స్టూడెంట్ లకు ఈ పరీక్ష నిర్వహించగా ఇందులో 47 మంది స్టూడెంట్లు పాల్గొన్నారు. అయితే ప్రతి స్కూల్ నుంచి ప్రతిభ కనబరిచిన ఐదుగురు స్టూడెంట్ లకు ఈ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువతలో ఆత్మస్థైర్యాన్ని నింపి, సమాజాన్ని ఆందోళన పరిచే సమస్యలకు పరిష్కారాన్ని చూపి, నిద్రిస్తున్న యువశక్తిని కార్యోన్ముఖులను చేయగల శక్తి స్వామి వివేకానంద సందేశానికి ఉందన్నారు. ఆ మహానాయుని సందేశం ద్వారా విద్యార్థులకు స్ఫూర్తి దాయక జీవితాన్ని అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. నిరాశ, నిస్పృహలకు లోను కాకుండా ఆదర్శ విద్యార్థులను తీర్చిదిద్దే ఇటువంటి కార్యక్రమాలకు తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని





స్వామి రంగనాధానంద ఫౌండేషన్ హైదరాబాద్ ట్రస్టీలు ప్రేమ్ కుమార్, నిదిఆనంద్ లు, రోటరీక్లబ్ ఆఫ్ హైదరాబాద్ మిడి టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు అమర్దీప్, హాజీరా చరవాణి సందేశంలో తెలిపారు. కాగా పాఠశాల స్థాయిలో జరిగిన ఈ పోటీ పక్షలో 10 పాఠశాలల నుండి సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొనగా, మండల మండల స్థాయిలో 47 మంది ఎంపికయ్యారు.వీరికి మండల స్థాయిలో శుక్రవారం పరీక్ష నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈనెల 26న ప్రథమ బహుమతి రూ.2016, ద్వితీయ బహుమతి రూ .1516, తృతీయ బహుమతి రూ. 1116, రెండు కన్సలేషన్ బహుమతులు రూ .516 ల తోపాటు విద్యార్థులకు స్ఫూర్తిదాయక వివేకానంద సాహిత్యం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మడత భాస్కర్, సేవా సమితి సమన్వయకర్తలు చంద్రశేఖర్, బోయినపల్లి ప్రమోద్ , వివిధ పాఠశాలల ప్రతినిధులు లయోలా స్కూల్ కరస్పాండెంట్ చంపక వల్లి, వెంకటేశ్వర్లు విజ్ఞానజ్యోతి కరస్పాండెంట్ సతీష్, ఆర్డిఎఫ్ స్కూల్ కోఆర్డినేటర్ జయంత్, మోడల్ స్కూల్ కోఆర్డినేటర్ భవాని, జెడ్పి హైస్కూల్ ఏనుగల్లు హెడ్మాస్టర్ నరసింహారావు, కస్తూరిబా గాంధీ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా తదితరులు పాల్గొన్నారు.

## మాల ధారణతో నగర సంకీర్తన



పర్వతగిరి (జనవరి 10 )సూర్య న్యూస్ : పర్వతగిరి మండలంలోని రోల్లకల్లు గ్రామంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని గ్రామంలో భక్తి వాతావరణం ఏర్పడిం ది 18 మంది భక్తులు మాల ధారణ వేసి గ్రామంలో నగర సంకీర్తన నిర్వహించారు .వీరందరూ తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్తున్నారు.



## ఎలుకుర్తి హవేలీలో ఘనంగా ముక్కోటి ఏకాదశి

గీసుగొండ జనవరి 10 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఎలుకుర్తి హవేలీ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల పురుషోత్తమచారిచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు.కొన్ని వందల సంవత్సరాల క్రితమే ఉత్తర ద్వారం ఈ దేవాలయంలో ఉందని,ముక్కోటి ఏకాదశి నాడు ఉత్తరం ద్వారా దర్శించుకుంటే సకల పాపాలు తొలగి మంచి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అర్చకులు సతీష్,రాజు, కమిటీ అధ్యక్షులు బొమ్మినేని నారాయణరెడ్డి, కమిటీసభ్యులు,గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరిక

### కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పొలసాని తిరుపతిరావు

### కాంగ్రెస్ హామీల జాప్యంపై భాజపా ఆధ్వర్యంలో

### ఎమ్మార్వోకి వినతి పత్రం

రేగొండ,జనవరి 10,మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలుచేయాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పొలసాని తిరుపతి రావు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎమ్మార్వో శ్వేత రావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు బంధు వానాకాలం,యాసంగి రెండు పంటలకు కలుపుకొని ఎన్నికల సమయంలో రూ.15000 ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఇపుడు మాట మారుస్తుందని రైతులకు బోనస్ ప్రకటిస్తానని చెప్పి ఇప్పటివరకు కూడా రైతుల ఖాతాలో జమ చెయ్యకపోవడం దురదృష్టకరం అన్నారు.రైతు కూలీలకు, కౌలు



రైతులకు రూ.12 వేల ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిపోయినప్పటికీ వాటి ఊసే తీయడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పసల్ భీమా యోజనను రాష్ట్రంలో అమలు చేయడం లేదని, కేంద్రం నుండి రాష్టానికి వచ్చే నిధులను కావాలనే అడ్డుకొని రేవంత్ రెడ్డి రైతులను నట్టేట ముంచుతున్నాడన్నారు. ఇదే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీల విషయంలో నిర్లక్ష్యం వహించినట్లయితే బాధిత రైతుల పక్షాన నిలబడి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య,మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్,మండల సీనియర్ నాయకులు దాసరి తిరుపతి రెడ్డి,సుదాటి వేణు రావు,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గన్ రెడ్డి లింగారెడ్డి,బండారి రవి, సాధు దేవేందర్,కాంతాల నారాయణరెడ్డి,శ్రీరాముల సంతోష్, సుంకరి మనోహర్,రవీందర్ గౌడ్, సత్తెనపల్లి శ్రీధర్, తోట రమేష్ నీరటి రంజిత్,రమణయ్య,రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

# యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద




**పరకాల ఆర్డీఓ నారాయణ**

**వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని**

**తమ లక్ష్యాలను సాధించే వరకు విశ్రమించవద్దు**

**పరకాల సీఐ క్రాంతి కుమార్**

**సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో నేషనల్ యూత్ డే**

**నిర్వహించడం అభినందనీయం**

**పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ**

**సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో**

**ఘనంగా వివేకానంద జయంతి నేషనల్ యూత్ డే వేడుకలు**




పరకాల, జనవరి 10, మేజర్ న్యూస్ సూర్య: యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద అని ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ అన్నారు. శుక్రవారం పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంట్రన్స్ వద్ద సిటిజన్ ఫోరం కన్వీనర్ డాక్టర్ నాగబండి విద్యాసాగర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద జీవితము సమాజంలో యువత పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాన వక్తగా సౌమిత్రి లక్ష్మణ చారి మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద అన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. నీలోనే శక్తి దాగి ఉంది నీవు ఏదైనా సాధించొచ్చు అంటూ యువతలో ప్రేరణ నింపి యువతకు రోల్ మోడల్ గా నిలిచిన గొప్ప వ్యక్తి వివేకానంద అని కొనియాడారు. నేటి సమాజంలో యువత స్వామి వివేకానంద ని స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. అనంతరం సిఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ తన ఉపన్యాసాలతో ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన స్వామి వివేకానంద మహోన్నత వ్యక్తి అని ఆయన గురువైన రామకృష్ణ పరమహంస పేరుతో రామకృష్ణ మఠాన్ని స్థాపించి ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో నేషనల్ యూత్ డే నిర్వహించడం అభినందనీయమని, విద్యార్థులు స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని తమ లక్ష్యాలను సాధించే వరకు విశ్రమించవద్దని అన్నారు. ప్రతి విద్యార్థి అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు నిరంతరం చదువుపై శ్రద్ధ చూపి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పేర్కొన్నారు. పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ సుష్మ లు మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయాలను చిన్నప్పటినుండే అలవర్చుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేవూరి విజయ పాల్ రెడ్డి , సిటిజన్ ఫోరం కమిటీ సభ్యులు ఆర్పి జయంత్ లాల్ , బండి సారంగపాణి , గందే వెంకన్న, చోలేటి సునందర్, వీరేష్ రావు, బెజ్జంకి కరుణాకర్ ,పాలకుర్తి తిరుపతి, పున్నం అశోక్ తదితరులు పాల్గొన్నారు.






# కల్తీ తినుబండారాల పట్టివేత

**అపరిశుభ్రంగా తయారు చేస్తున్న బొంది, కారా,చెకోడీలు సీజ్**

**తయారీ తేదీ లేకుండా మార్కెట్లో విక్రయాలు**

**వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి**

**టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్**

గీసుగొండ జనవరి 10 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ లో లైసెన్స్ లేకుండా అపరిశుభ్రంగా తయారు చేస్తూ తయారీ తేది వేయకుండా అమ్మడానికి సిద్ధంగా ఉన్న 48 వేల రూపాయల విలువ చేసే తినుబండారాలు కారా,భోంది,చెకోడిలను టాస్క్ ఫోర్స్ పోలీసులు గుర్తించి సీజ్ చేశారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ మాట్లాడుతూ వరంగల్ పట్టణం లో బేకరిలకు,కిరాణా షాపులకి కల్తీ తినుబండరాలు అమ్ముతున్నారనే పక్క సమాచారం తో టాస్క్ ఫోర్స్ పోలీసులు,వరంగల్ ఫుడ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ లు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు చేయగా నకిలీ వ్యాపారం బయటపడిందని తెలిపారు. సన్ బ్రాండ్ కంపెనీ కి చెందిన యజమాని ప్రిన్స్ మువేంద్ర ఎస్ ఆర్ ఆర్ తోట ప్రాంతానికి చెందిన వ్యక్తి లైసెన్స్ లేకుండా అపరిశుభ్రంగా తినుబండారాలను వివిధ బెకరిలకు,కిరాణా షాపులకు సప్లై చేయడానికి సిద్ధంగా ఉండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు,వరంగల్ జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ లు సంయుక్తంగా చేసిన ఆపరేషన్ లో రూ.48వేల విలువగల లైసెన్సు లేకుండా అపరిశుభ్రంగా తినుబండారాలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.దర్యాప్తు లో భాగంగా స్వాధీన పరుచుకున్న సామగ్రిని ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ కి అప్పగించినట్లు తెలిపారు. కాగా ప్రతిభ కనబరిచిన టాస్కోఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎం.రంజిత్ ,సబ్ ఇన్స్పెక్టర్ వి.దిలీప్,వరంగల్ జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ,టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఏఎస్ఐ సుధాకర్ ,కానిస్టేబుల్స్ సంతోష్ ,అంజి, గౌస్ పాషా లను టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ అభినందించారు.





## ఔటు సోర్సింగ్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

చిట్యాల, జనవరి 10 మేజర్ న్యూస్: తెలంగాణ మెడికల్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ క్యాలెండర్ ను శుక్రవారం సివిల్ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి రోగులకు ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరై వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ కార్యదర్శి కట్కూరి నరేందర్, ప్రధాన కార్యదర్శి అంకం కిషోర్, హెడ్ నర్స్ సరోజన, దేవిక, విజయ కుమారి, యూనియన్ నాయకులు రాజేష్, రమణ, రఘు, మహేందర్ లు పాల్గొన్నారు.



## నాపాక బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర



చిట్యాల, జనవరి 10, మేజర్ న్యూస్: మండలం లోని నైన్ పాక లోని నాపాక శ్రీ సర్వతో భద్ర లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనాన్ని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ దేవుడి ఆశీస్సులతో ప్రజలు సంతోషాలతో ఉంటూ వారి కుటుంబ సభ్యులకు మేలు మేరగాలని, పాడి పంటలు సమృద్ధిగా పండేలా ఉండాలని ఆశిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటి సి గొర్రె సాగర్, మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, నాయకులు కట్టెకొల్ల రాజు, బీరవోలు రాంరెడ్డి, తొట్ల ఐలయ్య, నందికొండ రాఘవరెడ్డి, కసుపాద సమ్మయ్య, నక్క రాజు, నూక రాజు, మంద గోపి, చిన్నాల వెంకన్న, ఏలేటి రాజు, తాటిపెల్లి శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

## మండల తెలంగాణ దివ్యాంగుల సమితి అధ్యక్షుడిగా కందికొండ రమేష్ ఎన్నిక



వెంకటాపూర్(రామప్ప) జనవరి 10మేజర్ న్యూస్ సూర్య : వెంకటాపూర్ మండలంలో దివ్యాంగుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మండల కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది అందులో భాగంగా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన కందికొండ రమేష్ పంచాయతీ కార్యదర్శి వెంకటాపూర్ మండల తెలంగాణ దివ్యాంగుల సమితిఅధ్యక్షుడిగా రాష్ట్ర అధ్యక్షులు మున్నాభాయ్ ఆదేశానుసారం తెలంగాణ దివ్యాంగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీనివాస్ ప్రకటించినారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొనడం జరిగింది.

## బీజేపీ15 డివిజన్ అధ్యక్షుడిగా ల్యాదల్ల ప్రభాకర్



గీసుగొండ జనవరి 10 మేజర్ న్యూస్ (సూర్య) బీజేపీ15డివిజన్ అధ్యక్షుడిగా గొర్రెకుంటకు చెందిన ల్యాదల్ల ప్రభాకర్ నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ ఉత్తర్వులు జారీచేశారు. కాగా..గతంలోను ప్రభాకర్ 15వ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరినీ కలుపుకుని పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానని పేర్కొన్నారు.తన నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళి ప్రసాద్ రావ్,డివిజన్ నాయకులకు,కార్యకర్తలు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు ఇందిరమ్మ ఇళ్లు నమూనా నిర్మాణానికి శంకుస్థాపన



రేగొండ,జనవరి 10,మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలో నేడు ఇందిరమ్మ ఇళ్లు నమూనా నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ఇందిరమ్మ ఇళ్లు నమూనా భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నారు.అనంతరం అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేయనున్నారు.

## ప్రొబెల్ మోడల్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు



గణపురంరూరల్, జనవరి 10 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులకు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ ముగ్గుల పోటీలు, పతంగుల ఎగురవేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయినీలు విద్యార్థినిలు వివిధ రకాల ముగ్గులను పాఠశాల ప్రాంగణంలో వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం ముగ్గులతో నిండిపోయింది. ముగ్గుల పోటీలో పతంగుల ఎగరవేతలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్, కరస్పాండెంట్ పబ్బ శంకర్ గౌడ్, డైరెక్టర్లు ల్యాదల్ల యాదగిరి గౌడ్ సుంకరి జగన్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీ పత్తి కొనుగోలు కేంద్రాలకు 5 రోజులు సెలవులు

స్టేషన్ ఘనపూర్, జనవరి10,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు అలాగే శివునిపల్లి గ్రామంలోని శివసాయి కాటన్ ఇండస్ట్రీస్ అదేవిధంగా రాజవరం గ్రామ పరిధిలోని సిరి కాటన్ ఇండస్ట్రీస్ మిల్లులకు 5 రోజులు సెలవులు ఉంటాయని మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,మార్కెట్ సెక్రెటరీ జన్ను భాస్కర్ శుక్రవారం తెలిపారు. 11 శనివారం వారాంతపు సెలవు,12 ఆదివారం సాధారణ సెలవు,13 సోమవారం భోగి పండుగ సెలవు,14 మంగళవారం సంక్రాంతి పండుగ సెలవు,15 బుధవారం కనుమ పండుగ సెలవులు ఉంటాయన్నారు.కావున రైతులు పైన తెలిపిన తేదీలలో మార్కెట్ యార్డుకు సిరి కాటన్ ఇండస్ట్రీస్ రాజవరం,శివసాయి కాటన్ ఇండస్ట్రీస్ మిల్లులకు తమ పత్తిని తీసుకువచ్చి ఇబ్బందులకు గురి కావద్దని తెలిపారు.తిరిగి 16 వతేది గురువారం పైన తెలిపిన పత్తి మిల్లులలో కొనుగోలు పునః ప్రారంభమవుతాయని ఈ విషయాన్ని రైతులు గమనించాలని చైర్ పర్సన్ తెలియజేశారు.



## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు



గణపురం,జనవరి 10 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్, దూలం కుమారస్వామి గౌడ్ ల ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా చిన్నారులు పాఠశాల ప్రాంగణంలో వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. సంక్రాంతి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినిలను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శాకీరాబేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, హేమలత, ముస్తాఖ్, దేవేందర్, సత్యనారాయణ, సదానందం, పీడీ సరత, కే కుమారస్వామి జి దేవేంద్ర కే జలందర్ ఎం శ్రీధర్ జి స్వర్ణలత డి చంద్రమౌళి సుస్మిత లు పాల్గొన్నారు.

## వేయి గొంతులు, లక్ష డప్పుల బహిరంగ సభను విజయవంతం చేయాలి

### ఎమ్మార్పీఎస్ నేతల పిలుపు



గణపురం జనవరి 10 మేజర్ న్యూస్ సూర్య: ఫిబ్రవరి 7న జరిగే వేయి గొంతులు లక్ష డప్పుల బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నేతలు పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ వ్యవస్థాప కులు మందకృష్ణ మాదిగ ఆదేశాలతో కార్యక్రమం నిర్వహించారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తానని మాట తప్పినందుకు మాదిగల సత్తా చాటుకోవడానికి లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల బహిరంగ సభ ఫిబ్రవరి 7న బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ నేతలు ఈ సందర్భంగా అన్నారు. డప్పు కళాకారుల రథయాత్ర గణపురం మండలానికి చేరుకోగా గణపురం మండలం ఇన్చార్జి బొల్లి బాబు ఘనంగా స్వాగతం పలికారు అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ భూపాల్ పల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతిలను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల జిల్లా అధ్యక్షులు ఓనపాకల కుమార్ పులిపాక ప్రతాప్ బిజెపి నాయకులు మంద మహేష్ కట్ల శంకరయ్య సొన్నాయిల వెంకటేష్ తిక్క రవి కోయిల కార్తీక్ చిలువేరు ఉదయాకర్ మోరే ప్రేమ సాగర్ కుక్కముడి కుమార్ దుప్పటి అంజి ఆలూరు మిన్ను లు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ముక్కోటి



## ఉత్తర ద్వారంలో దైవ దర్శనం

ఏటూరునాగారం జనవరి 10మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీసీతారాములను ఉత్తర ద్వారం ద్వారా భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 5.30లకు ప్రధాన అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వర్రావుశర్మ శాస్త్రోత్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించి ఉత్తర ద్వారాన్ని తెరిచారు. అనంతరం వేదపండితుడు మణికంఠ శర్మ ప్రత్యేక పూజలు, అర్చనలను జరిపించారు. ముక్కోటి ఏకాదశి రోజు ఉపవాసం ఉంటే కలిగే లాభాలను, భక్తి, శ్రద్దలతో దేవతలను పూజిస్తే వచ్చే ఫలాలను భక్తులకు వివరించారు. అర్చకులు రాదాకృష్ణశర్మ తీర్థప్రసాదాల వితరణ చేపట్టారు. చుట్టూ పక్కల గ్రామాల నుంచి వేకువజామునే ఆలయానికి భక్తులు చేరుకొని కొబ్బరికాలయలను కొట్టి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మార్మోగింది.

### కోటిరామ మహోత్సవం

మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో రామకోటి



మహోత్సవాన్ని యల్లాప్రగడ సూర్యనారాయణశర్మ చేపట్టారు. సృంగేరి శారధ పీఠం నుంచి వచ్చిన కోటి రామ నామ పత్రులను భక్తులకు అందజేసి వారితో శ్రీరామ శ్రీరామ అంటూ రాయించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై రామకోటి రాసిన పత్రులను అర్చకులకు అందజేశారు. వాటిని శారధ శక్తిపీఠానికి చేరవేయడం జరుగుతుందన్నారు. దీనివల్ల మోక్షం కలుగుతుందని తెలిపారు.




## టీపియుఎస్ డైరీ ఆవిష్కరణ

చిట్యాల, జనవరి 10 మేజర్ న్యూస్: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెకండరీ హైస్కూల్ జడల్ పేట ప్రధానోపాధ్యాయురాలు కె వాసంతి ఆధ్వర్యంలో శుక్రవారం టిపియుఎస్ డైరీ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిపియుఎస్ మండల అధ్యక్షుడు కానుగుల రఘుపతి మాట్లాడుతూ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ ను రద్దు చేయాలని త్రీ వన్ సెవెన్ సమస్యను పరిష్కరించాలన్నారు. ఐదు డిఏ లను వెంటనే చెల్లించి, పి ఆర్ సి ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ గౌరవ అధ్యక్షులు బుర్ర సదయ్య, మారబోయిన మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాం రఘుపతి, సట్లపల్లి మధు, మారబోయిన మనోహర్, సతీష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

జఫర్ గడ్, జనవరి 10 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీకాంత్ తెలిపారు. ఆరవ తరగతిలో అన్ని సీట్లకు ఏడు నుంచి పదవ తరగతిలో మిగిలిన సీట్లను భర్తీ చేయడానికి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి ఆన్లైన్లో దరఖాస్తులు ప్రారంభమయ్యాయని ఫిబ్రవరి 28 లగా ద్వారకాపు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేయడానికి ఓసి లకు 200 రూపాయలు బి సి ఎస్ టి ఎస్ సి పి.హెచ్.సి ఈడబ్ల్యూఎస్ వర్గాలకు 150 రూపాయల ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు ఏప్రిల్ మూడో తేదీన హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకుని ఏప్రిల్ 13వ తేదీన పరీక్షకు హాజరు కావాలని అన్నారు. వివరాలకు telanganams.cgg.gov.in వెబ్సైట్లో చూడవచ్చని తెలిపారు.

# శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం



## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి, జనవరి 10(మేజర్ న్యూస్ సూర్య): శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వి రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల మైదానంలో రాయపర్తి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కబడ్డీ క్రీడా పోటీలను ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ శారీరక, మానసిక దృఢత్వాన్ని క్రీడలు దోహదపడతాయని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను,క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని గ్రామీణ క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, ఓడినవారు నిరాశ చెందకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,పాలకుర్తి సోమనాద ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రేడ్డి, మాజీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు వల్లపు కుమార్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ ఖాన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య, జిల్లా నాయకులు గబ్బేట బాబు,మండల నాయకులు,మచ్చ నిల్లయ్య,వ్యవసాయ కమిటీ డైరెక్టర్ పుల్లూరు దామోదర్ రెడ్డి,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సోడెపు శ్రీనివాస్,మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బండి రాజేంద్రప్రసాద్,మచ్చ నిల్లయ్య,గోవర్ధన్ రెడ్డి, కోతి వీరన్న, గారే బిక్షపతి,ఉల్లెంగుల యాదగిరి, మల్యాల నరసింహమూర్తి,ఎస్కే రఫీ,చిట్యాల వెంకన్న,డేదావత్ రామ,పట్టణ యూత్ అధ్యక్షులు పీరని ప్రవీణ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉబ్బని నవీన్,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఫెరోజ్,గిరిగాని వేణు, ఎనగందుల సంతోష్,అశోక్, బక్కతట్ల శేఖర్, గుగులోతు నరేందర్, నగేష్, కమలాకర్ నాగరాజు,క్రీడాకారులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో రూ.15వేల రైతు భరోసా జమ చేయాలి

### బీజేపీ గిరిజన మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ తహసీల్దార్ కు వినతి



ములుగు ప్రతినిధి, జనవరి 9 ( మేజర్ న్యూస్ సూర్య) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా రూ.15వేల రైతు భరోసా కింద ప్రతీ రైతు ఖాతాలో జమ చేయాలని బీజేపీ గిరిజన మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం బీజేపీ ములుగు మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు బండి బాబుల ఆధ్వర్యంలో మేనిఫెస్టో హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ.. రైతులుకు ఎలాంటి షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చెల్లించాలని, కమిటీల పేరుతో కాలయాపన చేయొద్దన్నారు. రైతు కూలాలకు ఏడాదికి రూ.12వేల చొప్పున వెంటనే పంపిణీ చేయాలన్నారు. రైతులకోసం తీసుకువచ్చిన బీమా పథకాలను వెంటనే అమలు చేయాలని, రూ.500ల బోనస్ చెల్లించాలన్నారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళన చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు జినుకల కృష్ణాకర్ రావు, మాజీ మండల అధ్యక్షుడు గాదం కుమార్, ప్రధాన కార్యదర్శి బైకాని మహేందర్, ఉపాధ్యక్షుడు పాపి రెడ్డి, కోశాధికారి సాగర్, కార్యదర్శి శ్రీహరి, రవీందర్ రావు, చిన్న కొండ రెడ్డి, లకావత్ రాజు, అప్పాని సురేష్, అజ్మీర కిషోర్ నాయక్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



జఫర్ గడ్, జనవరి 10 మేజర్ న్యూస్ సూర్య:భక్తులు పరమపవిత్రంగా భావించే ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండలంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రామాలయంలోకి



భక్తులు ఉత్తర ద్వారంగుండా మహావిష్ణువు దర్శించుకున్నారు.ముక్కోటి ఏకాదశి రోజున శ్రీ మహా విష్ణువు గరుఢవాహనంపై మూడుకోట్ల దేవతలతో కలిసి భూలోకానికి విచ్చేసి భక్తులకు దర్శనమిస్తుంటారని భక్తుల నమ్మకం.ఈ ముక్కోటి ఏకాదశినే వైకుంఠ ఏకాదశిగా పిలుస్తుంటారు.ఈ ముక్కోటి ఏకాదశి వెయ్యి ఏకాదశిలతో సమానమని,ఈ రోజు మహావిష్ణువును దర్శించుకొనిఉపవాసం ఉండే భక్తులకు కార్యసిద్ధి కలుగుతుందని పురాణాలు



చెబుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పొడిచేటి వెంకటాచార్యులు, ఆర్యవైశ్య సంఘం జోన్ చైర్మన్ గందె సోమన్న, సంఘం మండలశాఖ అధ్యక్ష కార్యదర్శులు అంచూరి యుగంధర్ -కమల,దాంసెట్టి సోమన్న, బజ్జూరి మణికాంత్, బోనగిరి శ్రవణ్ కుమార్ , గందే మురళి సుధీర్ ప్రశాంత్ వెంకన్న ఇమ్మడి అశోక్ అంచు రు సురేష్ రాజయ్య పట్టపూర్ దాస్ మెరుగు రాజు మామిడాల మధు, నల్ల తీగల వెంకటేశ్వర్లు, జ్యోతి యాకయ్య బైరికృష్ణ భక్తులు స్వామివారి కృపకు తదితరులు హాజరయ్యారు

## నవీన్ రావ్ ఎంపిక పట్ల బిజెపి శ్రేణుల హర్షం

### మండల కేంద్రంలో ర్యాలీ బాణాసంచా కాల్చి వేడుకలు



గణపురం రూరల్, జనవరి 10 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల బిజెపి అధ్యక్షులుగా ఊర నవీన్ రావు ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి శ్రేణులు శుక్రవారం గణపురం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు నిశిదర్ రెడ్డి , జిల్లా సభ్యత్వ కన్వీనర్ జన్నే మొగిలి పాల్గొని నూతనంగా ఎన్నికైన నవీన్ రావు ను ఘనంగా సన్మానించారు. అనంతరం బాణాసంచా కాల్చి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పాపిరెడ్డి, దామోదర్ మండల ప్రధాన కార్యదర్శి దుగ్గిశెట్టి పున్నమ్ చందర్ మండల బూత్ అధ్యక్షులు రాజశేఖర్, హరిలాల్,మొగిలి, నరేందర్, రమేష్, నరేష్, భారతమ్మ, సాయి, జశ్వంత్, వంశీ కార్యకర్తలు కృష్ణ రెడ్డి, రాజశేఖర్,అరుణ, భార్గవ్, శివ, సంపత్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఎస్ఐగా తమాషా రెడ్డి



మహాదేవపూర్ జన వరి 10 మేజర్ న్యూస్ సూర్య: కాళే శ్వరం నూతన ఎస్సై గా తమాషా రెడ్డి నియమితుల య్యారు. పలిమేల మండలం ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న జి.తమాషా రెడ్డి ని కాలేశ్వరం ఎస్సైగా నియమిస్తూ శుక్రవారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె ఉత్తర్వులు జారీ చేశారు. భూపాలపల్లి సెంట్రల్ క్రైమ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న జె .రమేష్ ను పలిమెల ఎస్సైగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



## నాపాక దేవాలయంలో వైభవంగా కళ్యాణ వేడుకలు

చిట్యాల, జనవరి 10 మేజర్ న్యూస్: మండలంలోని నాపాక సర్వతోభద్ర దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా లక్ష్మి నర్సింహా స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఉత్తర ద్వార దర్శనం అనంతరం స్వామి వారి ఎదుర్కొల్లు వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ లక్ష్మీనారాయణ కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పూజా వేడుకలో పాల్గొన్నారు. సాయంత్రం కోలాటాలు సాంస్కృతిక భజన కార్యక్రమాలను నిర్వహించారు. కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. శనివారం వాహనములు బండ్లు తిరుగుట, స్వామి వారికి నవధాన్యం సమర్పించిన అనంతరం ఉత్సవ మూర్తుల విగ్రహాల ఊరేగింపు ఉంటుందని ఆలయ కమిటీ చైర్మన్ యాదాండ్ల రాజయ్య ప్రధాన అర్చకులు పెండ్యాల ప్రభాకర చార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్క భాస్కర్, కమిటీ డైరెక్టర్లు చెలుపురి రాజయ్య, తొట్ల ఎర్రయ్య, ఐలయ్య, కాశీపాక కమల, రాయరాకుల రవి, మియాపురం రమేష్, ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## జఫర్ గడ్ మండల కేంద్రంలో సంక్రాంతి సంబరాలు

### బజ్జూరి అశోక్ జ్ఞాపకార్థం క్రికెట్, ముగ్గుల పోటీలు

జఫర్ గడ్, జనవరి 10 మేజర్ న్యూస్ సూర్య: జఫర్గడ్ మండల కేంద్రం లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రముఖ వ్యాపారస్తులు బజ్జురి మణికాంత్ తన తండ్రి బజ్జురి అశోక్ జ్ఞాపకార్థం సంక్రాంతి సంబరాల పేరుతో 13న మహిళలకు ముగ్గుల పోటీలు, మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్లు ప్రారంభించినట్లు ఆయన శుక్రవారం సూర్య ప్రతినిధికి తెలిపారు. 13వ తేదీన మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద నిర్వహించే ముగ్గుల పోటీలకు మొదటి బహుమతి 3016, రెండవ బహుమతి 2016, మూడో బహుమతి 1016 అందించనున్నట్లు, అదేవిధంగా క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు బహుమతి 11 వేల రూపాయలు, రన్నర్పుగా నిలిచిన జట్టుకు అనేది వేల రూపాయలను అందించినట్లు అని తెలిపారు. క్రికెట్ పోటీలో పాల్గొనే జట్ల వివరాలు ఈనెల 12వ తేదీలోపు అందజేయాలని అన్నారు. ముగ్గుల పూర్తిగా పాల్గొనే మహిళలు ఎవరి రంగులు వారే తెచ్చుకోవాలని కోరారు. వివరాలకు 9177764281 ,9618475112,9014954974 నెంబర్లను సంప్రదించవచ్చని తెలియజేశారు.

## జిల్లాలో నలుగురు ఎస్ఐల బదిలీ









భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 10 మేజర్ న్యూస్: భూపాలపల్లి జిల్లాలో శుక్రవారం నలుగురు ఎస్ఐలు బదిలీ అయ్యారు. భూపాలపల్లి లో పనిచేస్తున్న సుధాకర్ను టేకుమట్ల ఎస్హెచ్ఓగా సిసిఎస్ లో పనిచేస్తున్న మచ్చ సాంబమూర్తిని భూపాలపల్లి 1 ఎస్ఐ గా పలిమెలలో పనిచేస్తున్న తామశ రెడ్డి ని కాళేశ్వరం ఎస్ హెచ్ ఓ గా నియమించారు. అదే విధంగా భూపాలపల్లి సిసిఎస్ లో పనిచేస్తున్న రమేష్ ను పలిమెల ఎస్ హెచ్ఓగా పోస్టింగ్ ఇస్తూ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె ఉత్తర్వులు జారీ చేశారు.

## మోడల్ పాఠశాలలో ముగ్గుల పోటీలు



చిట్యాల, జనవరి 10 మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల కు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రిన్సిపాల్ మేకల రమేష్ సమక్షంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాసాల వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ముగ్గుల పోటీలు ఆటలు, వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగలో అనేక రకమైనటువంటి తీపి వంటకాలు, ముగ్గుల పోటీలు, గొబ్బెమ్మలు, గంగిరెద్దుల విన్యాసాలు, బసవన్నల సంబరాలు, పతంగులు, పిల్లల ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా పండుగను పిల్లలు పెద్దలు సంతోషంగా జరుపుకుంటారని అన్నారు. పోటీలలో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నీలం రవీందర్, సమీరా, వాణి, ఆయేషా, శివ, రాజు, జోష్ణ, శ్రీలత, ప్రసన్న, శ్రీకాంత్, ఎండి కలీం పాషా, రామస్వామి, వేల్పుల భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనం

## దర్శనం ప్రారంభించిన ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు దంపతులు

స్టేషన్ ఘనపూర్(చిల్పూర్), జనవరి10,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోని శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామిదేవ స్థానంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకుల వేదమంత్రోచ్చరణలతో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధరరావు కిరణ్మయి దంపతులు కూష్మాండ బలితో ఉత్తర ద్వారమునకు ప్రత్యేక పూజలు చేసి దర్శనం ప్రారంభించారు.ఈ కార్యక్రమం ఆలయ ఈవో బి. లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల, పట్టణాల





నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి దంపతులు, డీపీవో నాగపూరి స్వరూప,డిప్యూటీ డి ఎం హెచ్ వో డా.సుధీర్, ఏసీపీ భీమ్ శర్మ,సీఐ శ్రీనివాస్ రెడ్డి ఎస్సై నవీన్ కుమార్, ధర్మకర్తల మండలి సభ్యులు, జూనియర్ అసిస్టెంట్ కే మోహన్, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, సౌమిత్రి శ్రీరంగాచార్యులు , కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది ప్రసాదం దాతలు మాచర్ల సత్యనారాయణ స్వరూపారాణి, చిందం శ్రీనివాస్ - చిత్రరేఖ దంపతులు పాల్గొన్నారు.





## బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గ బొల్లె సునీల్





వెంకటాపురం నూగూరు జనవరి 10 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లావెంకటాపురం మండలం బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గా బొల్లె సునీల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రంగా కిరణ్ సమక్షంలో నూతనంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ మెంబర్ గా రాష్ట్ర మరియుజిల్లా కార్యవర్గ సమావేశంలో ప్రకటించడం జరిగింది జిల్లా కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికైన బొల్లె సునీల్ మాట్లాడుతూ నన్ను జిల్లా కౌన్సిల్ మెంబర్ గా జిల్లా అధ్యక్షుల వారికి రాష్ట్ర అధ్యక్షుల వారికి జిల్లా కార్యవర్గ సభ్యులకు నాకు సహకరించిన వెంకటాపురం మండల పార్టీ కుటుంబానికి నా యొక్క ధన్యవాదాలు తెలుపుతున్నాను జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తూ రానున్న స్థానిక ఎన్నికలలో భారీ మెజారిటీ గ్రామపంచాయతీలు కైవసం చేసుకుంటామని ఆయన అన్నారు.

## భారతీయ జనతా పార్టీ గోవిందరావుపేట మండల అధ్యక్షులుగా మార్క సతీష్



గోవిందరావుపేట, జనవరి 10 (మేజర్ న్యూస్ సూర్య): గోవిందరావుపేట మండల భాజపా అధ్యక్షులుగా రాష్ట్ర పార్టీ నియమించిన ములుగు జిల్లా ఇంఛార్జి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో మార్క సతీష్ కి మండల అధ్యక్షులుగా నియమించారు. 2015లో సంవత్సరంలో నరేంద్ర మోడీ నాయకత్వానికి, మచ్చలేని పరిపాలనను చూసి ఆకర్షితులై పార్టీలో చేరి నీతి, నిజాయితీగా కష్టపడి పార్టీ అభివృద్ధికి పనిచేయటం జరిగింది. 2016లో గోవిందరావుపేట మండల ఉపాధ్యక్షులుగా, అనంతరం 2017లో మండల అధ్యక్షులు లేని సమయంలో మండల కన్వీనర్ గా పార్టీ బాధ్యతలు తీసుకుని పార్టీని నడిపించటం జరిగింది. మళ్ళీ 2024 సెప్టెంబర్ నెలలో ఆ సమయంలో ఉన్న మండల అధ్యక్షుని రాజీనామా వలన అనివార్య పరిస్థితులలో రెండవసారి మండల కన్వీనర్ గా జిల్లా అధ్యక్షుడు బలరాం నియమించిన తర్వాత పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసె దిశగా పార్టీ సభ్యత్వాలను అత్యాదికంగా చేసి జిల్లాలో చేపట్టి తన సమర్ధతను నిరూపించుకోవటం జరిగింది. పార్టీ కోసం నిరంతరం నిస్వార్ధంగా కష్టపడటాన్ని గుర్తించిన జిల్లా, రాష్ట్ర నాయకత్వం మండల అధ్యక్షులు గా నియమించి అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా మార్క సతీష్ మాట్లాడుతూ తనని భాజపా మండల అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి, సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై పార్టీ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా సతీష్ తెలిపారు.

## సిఈఐఆర్ పోర్టల్ ద్వారా చరవాణి తిరిగి బాధితునికి అందజేత



రేగొండ,జనవరి 10,మేజర్ న్యూస్ (సూర్య): బుగులోని జాతరలో పోగొట్టుకున్న చరవాణిని తిరిగి బాధితునికి డబ్ల్యూఎస్ఐ దివ్య శుక్రవారం అందజేశారు. కానిస్టేబుల్ సట్ల ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం.. రేగొండ మండలానికి చెందిన దేవేందర్ అనే వ్యక్తి సుమారు పదిహేను వేల రూపాయలు గల తన చరవాణిని బుగులోని వెంకన్న జాతరలో పోగొట్టుకున్నాడు. ఈ విషయమై రేగొండ పోలీస్ స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేయగా, వెంటనే దానికి స్పందించి సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసి, సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా గుర్తించి ఎస్ఐ సందీప్ కుమార్ ఆదేశాల మేరకు డబ్ల్యుఎస్సై దివ్య చరవాణిని తిరిగి బాధితునికి అందజేయడం జరిగిందని తెలిపారు.

## ధర్మారం తండాలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



కేసముద్రం,జనవరి 10, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలంలోని ఎంపీపీఎస్ ధర్మారం తండా ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినిలు ముగ్గుల పోటీలలో ఉత్సాహంగా పాల్గొని అందమైన ముగ్గులు వేసి వివిధ రంగులతో అందంగా అలంకరించారు. పాఠశాల ఆవరణలో సంక్రాంతి పండుగ సంప్రదాయాలు ఉట్టి పడేలా విద్యార్థినిలు వేసిన ముగ్గులు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగనబోయిన వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు డి. విజయ్ కుమార్ తోపాటు పలువు విద్యార్థులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ



డోర్నకల్ జనవరి 10: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండలం ముల్కలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం టిపిటిఎఫ్ డైరీ డోర్నకల్ మండల విద్యాశాఖ అధికారి లక్ష్మా, క్యాలెండర్ ను ముల్కలపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రుక్మాంగధర రావు వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సాయిబాబు,ప్రధాన కార్యదర్శి పులరాజు,ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు స్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి కళాశాల జెన్ పాక్ట్ తో ఒప్పందం



వరంగల్ ప్రతినిధి జనవరి9 మేజర్ న్యూస్(సూర్య) కిలా వరంగల్ మండలం బొల్లికుంట స్థానిక వాగ్దేవి విద్యాసంస్థలు ప్రముఖ సంస్థ జెన్ పాక్ట్ తో ట్రైనింగ్ %d% ప్లేసెమెంట్స్ కి సంబందించిన అవగాహన ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ఎంబీఏ విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ మరియు ఫైనాన్స్ %d% అకౌంట్స్ విభాగల్లో నైపుణ్యం శిక్షణ ఇచ్చి జెన్ పాక్ట్ కంపెనీలో పలు విభాగల్లో ఉద్యోగ అవకాశలు కలిపించడమే ప్రధాన ద్యేయంగా ఈ ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో జెన్ ఫాక్ట్ వరంగల్ ప్రతినిధులు విగ్నేష్,మంజుల వాగ్దేవి కళాశాల ప్రిన్సిపాల్ డా. ప్రకాష్, డా. ముస్తక్ అహ్మద్,వైస్ ప్రిన్సిపాల్ డా. తిరుపతి,డీన్ శశిధర్,హెడ్ భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ ఒప్పందం పట్ల కళాశాలల సెకరేటరీ డా. దేవేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తు కళాశాలలో ఎంబీఏ చదివిన, చదువుతున్న విద్యార్థులకి అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేసారు.

# మున్సిపాలిటీ అభివృద్ధి కి సహకరించండి

**-పలు రైల్వే స్టేషన్ లల్లో ముఖ్యమైన రైళ్లను ఆపాలి**
**-జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్**
**-కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిసిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనవరి 10,మేజర్ న్యూస్ (సూర్య ):మున్సిపాలిటీ అభివృద్ధి కి సహకరించాలాని,జిల్లా లోని పలు రైల్వే స్టేషన్ లల్లో ముఖ్యమైనా రైళ్లను ఆపాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని మార్యద పూర్వకంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ కలిసి కోరారు. ఈ సందర్భంగా మంత్రి తో హుస్సేన్ నాయక్ మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లా ఏర్పాటైన తర్వాత రోజురోజుకు అభివృద్ధి చెందుతూ వైద్య,నర్సింగ్, ఇంజినీరింగ్ కళాశాలలు, జిల్లా కార్యాలయాలు, వాణిజ్య వ్యాపారం వంటి అనేక విద్యాసంస్థల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాల ప్రజల సంఖ్య పెరగడంతో జిల్లా ప్రధాన పట్టణంలో మౌలిక వసతులుపెరుగుతున్నాయన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతున్నందున, అనేక కార్యకలాపాలకు కేంద్రంగా మరియు పొరుగు గ్రామాలకు ప్రధాన రవాణా వనరుగా చాలా మంది ప్రజలు ఇక్కడకు వచ్చి స్థిరపడుతున్నారు. ఈ కారణంగా, యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం చాలా అవసరం అని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ కోరారు. ఇప్పటికే ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి సర్వర్ ట్రాఫిక్ డిస్ట్రిబ్యూషన్‌కు కారణమవుతున్నందున, సిగ్నల్ కాలనీ సమీపంలో (వరంగల్ నుండి విజయవాడ వైపు వరంగల్ వైపు 2.0 కి.మీ.ల వద్ద) మంజూరైన కొత్త రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓ బి)ని త్వరగా పూర్తి చేయలని, మన్మధ తోట దగ్గర (వరంగల్ నుండి విజయవాడ రూట్‌లో వరంగల్ వైపు 2.0 కి.మీల వద్ద) రైల్వే ట్రాక్ దిగువన ఇప్పటికే ఉన్న కల్వర్టు/మినీ-బ్రిడ్జి నిర్మాణం / వెడల్పు చేయలని కోరారు. జిల్లా లైబ్రరీ పక్కన రైల్వే స్టేషన్‌లో రైల్వే ట్రాక్‌కి దిగువన ఉన్న కల్వర్టు/మినీ-బ్రిడ్జి నిర్మాణం / వెడల్పు చేయడం మరియు రైల్వే ట్రాక్ మరియు ప్రక్కనే ఉన్న రహదారికి ఎటువంటి ఆటంకం కలగకుండా బంధం చెరువు అవుట్‌లెట్ (వరంగల్ నుండి విజయవాడ మార్గంలో విజయవాడ వైపు 1.0 కి.మీల వద్ద) రైల్వే ప్రాంగణంలో రైల్వే ట్రాక్ వెంట తుఫాను నీటి కాలువను నిర్మించాలని కోరారు. నెక్కొండ, కేసముద్రం, మహబూబాబాద్, డోర్నకల్ రైల్వే స్టేషన్ లల్లో ముఖ్యమైన రైళ్లు ఆగేలా చూడాలన్నారు ఈ విషయంలో, మీ దృష్టికి సమర్పించి, మహబూబాబాద్ మునిసిపల్ లిమిట్స్‌లో పై అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయవలసిందిగా కోరారు. రైల్వే శాఖ మంత్రివర్యులు అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్లు హుస్సేన్ నాయక్ తెలిపారు.

# వృత్తి నిబద్ధతతో పని చేయండి



**విద్యార్థులను తీర్చిదిద్దండి**
**స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య.**
**నూతనంగా సర్వీసులో చేరిన ఉపాధ్యాయులకు సర్వీస్ బుక్స్ అందజేత**

కేసముద్రం,జనవరి 10, మేజర్ న్యూస్ (సూర్య): వృత్తి నిబద్ధతతో పనిచేయండి... విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దండి అని తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు కోట కనకయ్య అన్నారు. తాళ్ల పూస పెల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల్లో నూతనంగా విధులలో చేరిన ఐదుగురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు శుక్రవారం కాంప్లెక్స్ తరఫున ఆహ్వానం పలుకుతూ వారికి సర్వీస్ బుక్కులు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య డీఎస్సీ 2024 ద్వారా సెలెక్ట్ అయిన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారని,వారికి నాణ్యమైన విద్య అందించి ప్రతి విద్యార్థి జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడేలా తీర్చిదిద్దాలని సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ గోపాల శ్రీధర్ మాట్లాడుతూ..వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజున ఉపాధ్యాయులకు సర్వీస్ బుక్కులు అందజేయడం శుభసూచకం అన్నారు. ఓపెన్ చేసి కాంప్లెక్స్ కు మంచి పేరు తేవాలని కోరారు. బీరం జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు జీవితకాలం గుర్తుండే సర్వీస్ పుస్తకం ఇవ్వడం చాలా గొప్ప విషయమని, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్యను ఉపాధ్యాయులు జీవితంలో మరచిపోలేరని అన్నారు. ఈ కార్య క్రమంలో బత్తుల శ్రీధర్ ,ప్రమీల,వెంకన్న, గోపికృష్ణ , శ్రీనివాస్, సీఆర్పీ నేరెళ్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# యువజన ఉత్సవాల్లో గీసుగొండ కళాశాల విద్యార్థుల హవా

గీసుగొండ జనవరి 10 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకం కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో వాగ్దేవి డిగ్రీ పీజీ కళాశాలలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో పలు భాగాల్లో విద్యార్థులు తమ ప్రతిభ చూపించి 7 బహుమతులు సాధించి అగ్రస్థానంలో నిలిచారు.జానపద పాటల పోటీలో బి.అనూష ఎంపీసీ సెకండ్ ఇయర్ ప్రథమ బహుమతి,శాస్త్రీయ నృత్య విభాగంలో సిహెచ్ భాను ఎంపీసీ సెకండియర్ ద్వితీయ బహుమతి,వ్యాసరచన విభాగంలో బి.మేఘన ఎంపీసీ ఫస్టియర్ ద్వితీయ బహుమతి,సిద్దార్థ బైపీసీ సెకండ్ ఇయర్, బి.ఉదయ్ కిరణ్ సిఇసి సెకండియర్,ఎం యశోదర్ సిఈసి సెకండియర్ ద్వితీయ బహుమతి,రంగోలి విభాగంలో ఎస్ ఉమామహేశ్వరి ఫస్ట్ ఇయర్ తృతీయ బహుమతి సాధించినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రావు అభినందించారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఎంపీ రవిచంద్ర



### వైకుంఠ ఏకాదశి సందర్భంగా

### కుటుంబ సమేతంగా దర్శనం

వరంగల్ ప్రతినిధి జనవరి10 మేజర్ న్యూస్ (సూర్య)రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి,ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లు తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి తిరుపతిలో శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

కలియుగ ఇష్ట దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని ఆలయంలో వేద పండితులు కండువాలతో సత్కరించి,ఆశీర్వచనాలు పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో, ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా వర్ధిల్లాలి అని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తదితరులు శ్రీవెంకటేశ్వర స్వామిని ప్రార్థించి వేడుకున్నారు.

# శ్రీ అభయ ఆంజనేయ స్వామి శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో వైభవంగా వైకుంఠ ఏకాదశి





కాజీపేట డిసెంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య కాజీపేట లోని జూబ్లీ మార్కెట్ లో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా అత్యంత విభంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమంలో భాగంగా ఉదయం ఆరు గంటలకి ఉత్తర ద్వార దర్శనం ఉత్సవమూర్తులకు పంచామృతాలతో అభిషేకము, అలంకరణ, ఆకు పూజ, లక్ష పుష్పార్చనలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ చమురు మరి విత్తన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి సుజాత దంపతులు, వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ మోత్కూరి రామేశ్వరరావు, బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య మహిళా అధ్యక్షురాలు దేవులపల్లి వాణి, జిల్లా అధ్యక్షులు ఉదయమరి కృష్ణమూర్తి, అయినవోలు రాధాకృష్ణ శర్మ, సాయి కృష్ణ శర్మ భక్తులు పాల్గొన్నారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు ఏటువంటి అసౌకర్యం లేకుండా దేవాలయ కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. హనుమాన్ యూత్ సభ్యులు మెడికవర్ హాస్పిటల్స్ వారిచే వచ్చిన భక్తులకు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు సేవించి ఉచిత వైద్య శిబిరంలో భక్తులు అధిక సంఖ్యలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఇటువంటి పర్వదినాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకుగాను జాగర్లపూడి శ్రీనివాస శర్మ కి ప్రజలు భక్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## డీ టీ ఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



కేసముద్రం,జనవరి 10, మేజర్ న్యూస్ (సూర్య):డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ ఆవరణలో డి టి ఎఫ్ శ్రేణులు, ఉపాధ్యాయులు పాల్గొని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి ఎం.భీముడు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు విపరీతముగా పెరిగిపోతున్నాయని, ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ ఐదు డిఏలు, పీఆర్సీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగులు ఉపాధ్యాయులకు సంబంధించిన జిపిఎఫ్, టి ఎస్ జి ఎల్ ఐ, సరెండర్, మెడికల్ రీయంబర్స్మెంట్ తదితర అమౌంటు రెండు సంవత్సరముల నుండి ఈ కుబేర్లకే పరిమితమై వారికి రావలసిన నగదు రాకుండా ఉద్యోగులు ఉపాధ్యాయులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఎన్నో హామీలిచ్చి వచ్చిన ఈ ప్రభుత్వం ఇకనైనా ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించా లని డిమాండ్ చేశారు.మండల బాధ్యులు కీర్తి నాగయ్య మాట్లాడుతూ.. ఉద్యోగుల పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించి సి పి ఎస్ ను ను రద్దు చేయాలని కోరారు. అలాగే ఎన్ ఈ పి 2020 పాలసీని వెంటనే విరమించుకోవాలి ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించకపోతే ఎన్ని రకాల ఉద్యమాలు చేయడానికైనా తాము సిద్ధంగా ఉన్నట్లు కీర్తి నాగయ్య తెలిపారు. తాము ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోవడం శోచనీయం అని నాగయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బి.రాజు, ఉపాధ్యాయులు గంగుల శ్రీనివాసు జిల్లా కౌన్సిలర్, కీర్తి నాగయ్య, డి. రవీందర్, ఎస్ రవి,వి. హరికిషన్ తదితరుల పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు



శాయంపేట, డిసెంబర్ 10, ( సూర్య న్యూస్) : మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర, శ్రీ శివ మార్కండేయ దేవాలయ సముదాయాల లో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లను శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు మార్త రాజకుమార్ లు వైభవంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా దేవాలయ శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ అర్చకులు కృష్ణమాచారి, మార్కండేయ స్వామి దేవాలయ అర్చకులు రాజ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి మాట్లాడుతూ నెలకు రెండు చొప్పున 24 ఏకాదశిలు వస్తాయని అందులో అత్యంత ముఖ్యమైనది వైకుంఠ ఏకాదశి అని ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశిలతో సమానమని అన్నారు.అందుకోసమే ఈ పర్వదినాన్ని ముక్కోటి ఏకాదశి అని కూడా పిలుస్తారని తెలిపారు. మహావిష్ణువు గరుడ వాహనము అధిరోహించి మూడు కోట్ల దేవతలతో భూలోకానికి వచ్చి దర్శనం ఇస్తారని నమ్మకం.ఇలాంటి విశిష్టత కలిగిన వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజున భక్తులు స్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం ద్వారా దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి, శ్రీ శివ మార్కండేయ స్వామి దేవాలయ చైర్మన్ భాసని సూర్య ప్రకాష్,వినుకొండ శంకరాచారి,బత్తుల రమేష్, గట్టు సురేష్, మామిడి రాజు, కుసుమ వెంకటకృష్ణ,గట్టు కిషన్,మార్త సుమన్, గోరంట్ల ప్రశాంత్,మార్త సుభాష్, మాధవ,చంటి,భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాటల ప్రభుత్వం కాదు - చేతల ప్రజా ప్రభుత్వం



### కాంగ్రెస్ ప్రభుత్వంఅర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న గొప్ప ప్రజా ప్రభుత్వం

### నాడు కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన రేషన్ కార్డు లు నేడు మళ్ళీ కాంగ్రెస్ హయాంలోనే

### డిజిటల్ హెల్త్ కార్డు, రేషన్ కార్డుల పంపిణికి రంగం సిద్ధం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

కాజీపేట డిసెంబర్ 10 మెజర్ న్యూస్ (సూర్య) కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతిమాట, ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే తిరుతామని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కాజీపేట మండలం లోని 64వ డివిజన్ పరిధిలోని మడికొండ వినాయక నగర్ కాలని లో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు స్మార్ట్ సిటీ నిధులు సుమారు 3.5 కోట్ల రూపాయలు వ్యయంతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు నగర మేయర్ గుండు సుధారాణి. డివిజన్ లలో ప్రతి కాలనీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ ల నిర్మాణం పనులు చెప్పాడుతామని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. మంజూరు చేసిన పనులను నిర్ణత సమయంలో పూర్తి నాణ్యత ప్రమాణాలు అమలు చేస్తున్నామన్నారు. 1కోటి 50 లక్షలతో బస్తీ దవాఖాన మంజూరు చేశామన్నారు. మడికొండ డంపింగ్ యార్డ్ త్వరలోనే షిఫ్ట్ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత లోక్ సభ ఎన్నికల్లోనే మాట ఇచ్చారు అన్నారు. మడికొండ పెద్ద చెరువును సుందరీకరణ చేసి వాకింగ్ కి అనుగుణ విధంగా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచమని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు.

ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్నీ గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మరియు ఈ నెల ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా ఇవ్వనున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల ప్రభుత్వం దయచేసి ప్రజలందరూ బిఆర్ఎస్, బిజెపి నాయకుల మాయమాటలకు మోసపోకుండా అన్నం పెట్టే కాంగ్రెస్ పార్టీని హక్కున చేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఆవాల రాధిక, స్థానిక డివిజన్ అధ్యక్షుడు కుర్ల మోహన్, మెట్టుగుట్ట ఆలయ చైర్మన్ పైడిపాల రఘుచందర్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు నీలం రజిని, బైరీ లింగమూర్తి, తొట్ల రాజు, వస్కుల నాగరాజు, కాజీపేట మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఔరా అనిపించే ఐదున్నర ఫీట్ల సొరకాయ



నర్సంపేట, జనవరి 10, మేజర్ న్యూస్ (సూర్య): చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో లింగాల సునీత స్వామి ఇంట్లో అందరు ఆశ్చర్యం చెందే విధంగా ఐదున్నర ఫీట్ల సొరకాయ కాసింది. సొరకాయ రెండు నుంచి రెండున్నర ఫీట్ల మధ్యలో పెరగడం చూస్తుంటాం. కానీ ఈ సొరకాయ ఐదున్నర ఫీట్లతో పెరగడంతో ఆ గ్రామంలో పెద్ద చర్చ జరుగుతుంది, ఆ విషయం ఆ నోట ఈ నోట గ్రామ ప్రజలందరికీ తెలిసి చుట్టుపక్క గ్రామాల నుంచి ప్రజలు వచ్చి చూసి హౌరా ఏమిరా ఈ సొరకాయ అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## బట్టుపల్లి గ్రామంలో పద్మశాలి స్మశాన వాటిక నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



కాజీపేట డిసెంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య)గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధిలోని బట్టుపల్లి గ్రామంలో జనరల్ నిధులు సుమారు 18 లక్షల రూపాయల నిధులతో పద్మశాలి స్మశాన వాటిక నిర్మాణ అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. అనంతరం గ్రామంలో మరొక స్మశాన వాటిక లో సెంటర్ లైటింగ్ కి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జలగం అనిత - రంజిత్ రావు, డివిజన్ అధ్యక్షుడు రాజారపు స్వామి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంగుల శ్రీనివాస్ రెడ్డి, స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాలలో రోడ్డు భద్రత పాటిద్దాం ప్రమాదాలు నివారిద్దాం



కాజీపేట డిసెంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య అనుమకొండ జిల్లా కాజీపేట మండలం సోమిడి గ్రామంలో గల తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాల మరియు ఒలంపియాడ్ పాఠశాలలో రోడ్డు భద్రత పాటిద్దాం ప్రమాదాలు నివారిద్దాం అనునినాదంతో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ఝా ఆదేశానుసారం చేపట్టిన అవగాహన కార్యక్రమానికి వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాలేజీ విద్యార్థులు లకు రోడ్డు సేఫ్టీ గురించి వారు పాటించవలసిన నియమాలు గురించి వివరిస్తూ యువత తొందరపాటుతో చేసే ప్రయాణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, దేశంలో రోజుకు లక్షలాదిమంది ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల తమ ప్రాణాలను కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పాటించి ప్రమాదల నివారణకు కృషి చేయాలని ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు గుర్తు చేశారు. కాజీపేట ట్రాఫిక్ సిఐ నాగబాబు మాట్లాడుతూ మనం కొనుక్కున్న 20,000 సెల్ ఫోన్ కే స్క్రీన్ గార్డ్ వేసుకొని ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నా మనం ఎంతో విలువైన మన ప్రాణాలు మాత్రం నీలుపుకోవడానికి హెల్మెట్ పెట్టుకోవడం లేదని, హెల్మెట్ సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సెల్ ఫోన్ డ్రైవింగ్ ప్రమాదాల వల్ల జరిగే అనర్ధాలను దృశ్య రూపంలో విద్యార్థులకు అవగాహన కలిగించారు. కాజీపేట ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ రామారావు మాట్లాడుతూ తల్లిదండ్రుల విలువను, గురువుల విలువలను తెలుసుకొని చదువుకోవడమే కాకుండా సమాజానికి మార్గదర్శకులుగా అవ్వాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని, తన పాటలతో విద్యార్థులకు అవగాహన కలిగించారు తాళ్ల పద్మావతి కాలేజీల కరస్పాండెంట్ తాళ్ల వంశీ మాట్లాడుతూ చిన్న చిన్న పొరపాట్ల వల్ల బైకు నడిపే వాళ్ళు ప్రమాదాలకు గురైె తల్లిదండ్రులకు కడుపుకోత కలిగిస్తున్నారని ట్రాఫిక్ రూల్స్ పట్ల ఎటువంటి అవగాహన కైనా తమ విద్యార్థుల సిద్ధంగా ఉన్నారని తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని తెలియజేశారు. ప్రిన్సిపల్ వేలు మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని తమ తల్లిదండ్రులు బయటికి వెళ్లే క్రమంలో బండి కీస్ తో పాటు హెల్మెట్ కూడా అందించాలని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకుండా, మందు తాగి డ్రైవ్ చేయకుండా తమ పెద్దలకు ప్రతిరోజు విద్యార్థులు గుర్తుచేయాలని అన్నారు. సుమారు 300 మంది విద్యార్థిని విద్యార్థులు, డైరెక్టర్ చైతన్య, వైస్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఏవో మహేందర్ రెడ్డి, అహ్మద్ మొదలగువారు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ మండల అధ్యక్షుడిగా రామకృష్ణ



శాయంపేట, జనవరి 10, ( సూర్య న్యూస్) : భారతీయ జనతా పార్టీ శాయంపేట మండల అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన నరహరిశెట్టి రామకృష్ణ ను నియమించినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంస్థ గత ఎన్నికల అధికారి కడ గంచి రమేష్ గురువారం ప్రకటించారు.గతంలో రామకృష్ణ ఏబీవీపీ మండల అధ్యక్షుడిగా 2011లో పనిచేశారు. 2013లో యువమోర్చా మండల అధ్యక్షుడిగా, 2013 లో గ్రామ వార్డ్ మెంబర్ గా, 2014లో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షునిగా 2015 నుండి 2018 వరకు జిల్లా సహాయ ప్రచార కార్యదర్శిగా,2018 నుండి మండల ప్రధాన కార్యదర్శ గా పనిచేశారు. రామకృష్ణ బిజెపి పార్టీకి చేసిన సేవలను గుర్తించి మండల బిజెపి పార్టీ అధ్యక్షునిగా ఎంపిక చేశారని అన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తన పై నమ్మకంతో మండల పార్టీ బాధ్యతలను అప్పగించినందుకు, పార్టీ బలోపేతానికి అందరి సహకారం తీసుకొని కృషి చేస్తానని అన్నారు.రానున్న స్థానిక ఎన్నికలలో మండలంలో పార్టీ జెండా ఎగరవేయడానికి కష్టపడి పని చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏడు నూతు ల నిషిదర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగపురి రాజమౌళి గౌడ్,పాపన్న, యుగంధర్,చదువు రామచంద్రారెడ్డి, మొగిలి, రాష్ట్ర నాయకులు చకిలం రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, మాజీ మండల అధ్యక్షులు గడ్డం రమేష్,బీజేవైఎం మాజీ జిల్లా అధ్యక్షులు తాడికొండ మౌనిక రవికిరణ్, నాయకులు బాసాని విద్యాసాగర్, వనం దేవరాజ్,ఉప్పు రాజు, కానుగుల నాగరాజు,గంగుల రమణారెడ్డి,కొత్తపల్లి శ్రీకాంత్, మంద సురేష్,లాడే శివ, మామిడి విజయ్,ఎర్ర రాకేష్ రెడ్డి, మరియు బూత్ అధ్యక్షులకు, తన ఎన్నికకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దివ్య క్షేత్రం లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం





కాజీపేట డిసెంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య) అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు కలియుగ ప్రత్యక్ష దైవం అయినటువంటి శ్రీ శ్రీనివాసుని ఉత్తర ద్వార దర్శనాన్ని శ్వేతార్క మూలగణపతి దేవాలయం దివ్య క్షేత్రంలో ఉదయం ప్రాతక్కాల సమయంలో స్వామివారికి ఏడు ద్వారాలను దాటి భక్తులకి దర్శనాన్ని ఇవ్వడం జరిగింది. ముందుగా స్వామివారి సుప్రభాత సేవ నిర్వహించుకొన్న అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను నగర సంకీర్తన పల్లకితో ఊరేగింపు చేసి కోలాటలతో మడవిధుల్లో మంగళహారతులతో నృత్య ప్రదర్శనతో గావించిన అనంతరం స్వామివారి ద్వార దర్శనాన్ని భక్తులు తిలకించడం జరిగింది. అనంతరం దేవాలయంలో స్వామివారి సన్నిధిలో తిరుప్పావై పాశురాలను నిర్వహించుకొని గోవింద నామాలు, విష్ణు సహస్రనామ పారాయణం చేసుకొని తీర్థ గోష్టి ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ పరిపాల నిర్వాహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో వైష్ణవ దేవాలయ అర్చకులు టం టం దయాకర్ స్వామి ఆధ్వర్యంలో దేవాలయ అర్చకులు హరికృష్ణ స్వామి, మనోజ్ కుమార్ త్రిపాఠీ ఆనంద్ కుమార్ త్రిపాఠి, రోహిత్ ఉపాధ్యాయ నేత్వర్యంలో దేవాలయ ఇంచార్జ్ హరిపురం రవీంద్రనాథ్ సునంద నేత్వర్యంలో దేవాలయ కార్యకర్తలు లక్ష్మీ కల్పన, లక్ష్మీ సీనమ్మ, రజిత, సుప్రజ, ఉమారాణి, అరుణాదేవి, గుణవతి, సుజాత, అంజనీప్రియ, భాగ్యలక్ష్మి, గంగుల రాజిరెడ్డి, తుమ్మ శ్రీనివాస్, రామ్ ప్రకాష్, శ్రీనివాస్, ముసుకుల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పల్లకి సేవలో మరిపెడ బంగ్లా ఎమ్మార్వో విజయ్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది మేనేజర్ లక్క రవి, పిఆర్వో మనీదీప్, గంటా శ్రీనివాసరావు, పిట్టల పద్మ, వనమాల వజ్రమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు. అయినవోలు వెంకటేశ్వర శర్మ నిర్వహణలో ఈ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది.

# వెంకటేశ్వర ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం





నర్సంపేట, జనవరి 10, మేజర్ న్యూస్ (సూర్య):
శుక్రవారం రోజున ప్రధానార్చకులు రామానుజాచార్యులు చేతుల మీదుగా శ్రీ భూనీళసమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ఉదయం 4 గంటల నుండి స్వామివారికి అంగరంగ వైభవంగా పంచామృత స్నాపన అభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారిని అలంకరణ చేసి ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులందరూ ఉత్తర ముఖముగ ద్వారా స్వామి వారిని దర్శనం చేసుకున్న భక్తులు ఆ స్వామివారి నామస్మరణంతో తన్మయం చెందారు. అనంతరం సేవా కాలము పాశుర విన్నపము ఆరగింపు తరువాత భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు స్వామివారిని భక్తులు దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జగన్ మోహన్ రెడ్డి, వెన్ శెట్టి శ్రీనివాస్, దుబ్బా రమేష్ ,రామగుని సుధాకర్ ,భక్తులు శిరీష శైలజ సత్యవతి పద్మ లక్ష్మి శ్రీవిద్య సంధ్య సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ స్కూల్ లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు



మరిపెడ జనవరి 10,మేజర్ న్యూస్ (సూర్య ): మరిపెడ గ్లోబల్ కేరళ మోడల్ హై స్కూల్, ప్రైమరి పాఠశాలల్లో ముందస్తు గా తెలుగు వారి పెద్ద పండుగ అయిన సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాఠశాల ఆటస్థలంలో గాలిపటాల పోటీలు నిర్వహించారు.పిల్లలు డ్యాన్స్ లతో అలరించారు.విద్యార్థినీ, విద్యార్థులు రకరకాల పూలతో,గొబ్బెమ్మలతో పలు రకాల రంగులతో రంగవల్లులు వేశారు. వారిని ఉపాధ్యాయు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ లు అబ్జల్, కాలు నాయక్,ప్రిన్సిపాల్ బెన్ని ధామస్, అనిల మేడం,బిజు జోసెఫ్, టీచర్స్ స్వప్న, తదితర టీచర్స్,మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# పోచారం డప్పు కళాకారుల సంఘం నూతన గ్రామ కమిటీ ఎన్నిక





## అధ్యక్షులుగా కొయ్యడ రాజు మాదిగ

పరకాల రూరల్ జనవరి 10 మేజర్ న్యూస్:ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో డప్పు కళాకారుల సంఘం నూతన గ్రామ కమిటీ నిర్మాణం కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామంచ రాజేందర్ మాదిగ ఆధ్వర్యంలో పరకాల మండలం పోచారం గ్రామ డప్పు కళాకారుల కమిటీ ఏర్పాటుకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఈర్ల సాగర్ మాదిగ డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోగిల రవి మాదిగ డప్పు కళాకారుల సంఘం పోచారం గ్రామ కమిటీ నిర్మాణాన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

పోచారం డప్పు కళాకారుల సంఘం గ్రామ శాఖ అధ్యక్షునిగా కొయ్యడరాజు మాదిగను ఉపాధ్యక్షుడిగా జన్ను శంకర్ మాదిగ ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ విజయేందర్ మాదిగ కార్యదర్శిగా ఈర్ల రాజు మాదిగ కోశాధికారిగా కొయ్యడ అరవింద్ మాదిగలను పోచారం గ్రామ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు కృష్ణ జంపన్న సురేష్ రవీందర్ రాజు రఘుపతి దినేష్ మొగిలి రాజయ్య కృష్ణ ఎర్రన్న రాజు శంకర్ సందీప్ అర్జున్ రాకేష్ సదయ్య లింగయ్య సాంబయ్య సంపత్ నాగరాజు వెంకటేష్ మాదిగలు కుల పెద్దలు పాల్గొన్నారు.

# రైతుల ఇబ్బందిని తమ ఇబ్బందిగా భావిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం





## ఎస్సారెస్పీ కాలువ సమస్యను అధికారులతో కలిసి పరిష్కరించిన డిసిసి ఉపాధ్యక్షులుబాలాజీ నాయక్

నెల్లికుదురు జనవరి 10 మేజర్ న్యూస్(సూర్య) రైతుల పక్షపాతిగా వ్యవహరిస్తూరైతుల ఇబ్బందిని తమ ఇబ్బందిగాభావిస్తూ రైతుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు.మండలానికి చెందిన వివిధ గ్రామాలకు యాసంగి పంటకుఎస్సారెస్పీ కాలువ ద్వారా అందే నీటిని రైతుల ఫిర్యాదు మేరకుశు క్రవారంఇరిగేషన్ ఏఈ వినయ్ కుమార్ తో కలిసి డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ సంగెంలోని తీగరాజుపల్లి గ్రామం వద్ద ఉన్నఎస్సారెస్పీ కాల్వ ఓటిపాయింట్ వద్దనున్నసమస్యను రైతులతో కలిసి పరిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూరైతులు ఎవరుధైర్య పడవద్దని పంటకుకావలసిన నీరుతప్పకుండా అందుతాయని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలోఏఎంసి డైరెక్టర్ భాస్కర్ నాయక్,సంతోష్,సురేష్,జానీ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట లో నికాన్ కెమెరా వర్క్ షాప్




నర్సంపేట, జనవరి 10,మేజర్ న్యూస్ (సూర్య):నీకాన్ కెమెరా పనితీరు కొత్తగా మార్కెట్ లోకి వస్తున్న నికాన్ మోడల్స్ గురించి స్థానిక ఫోటో వీడియో గ్రాఫర్లకు అవగాహన కల్పించడానికి నర్సంపేటలోని ఐ ఎం ఎ హాల్ లో నర్సంపేట అసోసియేషన్ అధ్యక్షుడు దుర్గేశ్ గౌడ్ అధ్యక్షతన నికాన్ కంపెనీ, రాష్ట్ర, జిల్లా కమిటీ మరియు నర్సంపేట ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమం కమిటీ సహకారంతో కెమెరా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ నుండి టెక్నికల్ ఇంచార్జి గఫర్, శివ జ్యోతి ఎలక్ట్రానిక్స్ నుండి బాలాజీ,రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వచ్చిన వారు మాట్లాడుతూ ఈ వర్క షోప్ వల్ల కెమెరాలోని సమస్యలు, కొత్త మోడల్స్ పనితీరు ఫోటో వీడియో గ్రాఫర్లకు ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు.వీరితోపాటు నర్సంపేట అసోసియేషన్ బాధ్యులు మరియు ఫోటో వీడియో గ్రాఫర్ అధిక సంఖ్యలో పాల్గొని కెమెరా పనితీరులపై వారికున్న అనుమానాలను అడిగి తెలుసుకున్నారు.

## గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

### తహసిల్దార్ నాగరాజు ఎదుట బైండోవర్



పరకాల రూరల్ జనవరి 10 మేజర్ న్యూస్:నడికుడ మండలం సర్వాపూర్ గ్రామానికి చెందిన సున్నపు రాజేందర్ తండ్రి పేరు శంభు లింగం వయస్సు 34 గ్రామ శివారులో ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారుచేసి చుట్టూ పక్కల గ్రామాలకు తరలిస్తున్నారని. నమ్మదగిన సమాచారం మేరకు గురువారం రాత్రి పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎస్సై సులోచన ఎక్సైజ్ కానిస్టేబుల్స్ బృందంతో కలిసి శాయంపేట మండలం గట్ల కనపర్తి గ్రామంలో గుడుంబా తరలిస్తున్న రాజేందర్ ను పట్టుకోవడం జరిగింది. శుక్రవారం నడి కూడ మండల తహసిల్దార్ నాగరాజు ఎదుట సున్నపు రాజేందర్ ను బైండ్ వర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేసిన అమ్మిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని బైండోవర్ చేసిన అనంతరం మళ్లీ గుడుంబా తయారు చేస్తే వారు కటకటాల వెనక్కి వెళ్లాల్సిందేనని ఎక్సైజ్ సులోచన అన్నారు.

## జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కర్నాటి పార్వతమ్మ



నర్సంపేట, జనవరి 10, మేజర్ న్యూస్ (సూర్య):ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కా లాంబ గారి ఆదేశాల మేరకు, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సూచనతో తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు రెండవసారి వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా శ్రీమతి కర్నాటి పార్వతమ్మ నీ ప్రకటిస్తూ, నియామక పత్రం అందించారు., ఈ సందర్భంగా పార్వతమ్మ మాట్లాడుతూ ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికకు కృషిచేసిన ఏఐసీసీ కమిటీకి, రాష్ట్ర నాయకత్వానికి, ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి కి,ఉమ్మడి జిల్లా నాయకులకు, కూడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి కి, తోటి మహిళా కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. తన పై ఇంత నమ్మకం తో ఇచ్చిన పదవికి మరియు పార్టీకి వన్నె తెచ్చే విధంగా పనిచేస్తానని తెలిపారు.

### శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న -ఎమ్మెల్యే దొంతి దంపతులు



నర్సంపేట, జనవరి 10, మేజర్ న్యూస్ (సూర్య):వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శుక్రవారం వేకువ జామున కుటుంబ సమేతంగా దర్శించుకున్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి.మాట్లాడుతూ నర్సంపేట ప్రజలపై , రాష్ట్ర ప్రజలందరి పై శ్రీవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో, ఆయుఆరోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందని అన్నారు.

# నెలరోజులుగా రైతులకు అందని బోనస్

# రైతులకు బోనస్ ఎగవేతకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర



### సన్నాలకు బోనస్ ,రైతులకు రుణమాఫీ,రైతుభరోసా చెల్లించడంలో విఫలమైన కాంగ్రెస్

### నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట, జనవరి 10, మేజర్ న్యూస్ (సూర్య):బోనస్ ఇవ్వకుండా రైతుల నెత్తిన కుచ్చుటోపీ పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు పెద్ది సుదర్శన్ రెడ్డి. సన్నాలకు బోనస్ అంటూ రైతులకు సున్నం పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక ఉమ్మడి జిల్లాలో 85.24 కోట్ల రూపాయల బోనస్ డబ్బులు రైతులకు చెల్లించాలి అన్నారు.33,958 మంది రైతులకు బోనస్ అందించకపోవడం కాంగ్రెస్ దిగజారుడుతనానికి నిదర్శనం.రైతు రుణమాఫీలో మోసం,రైతు భరోసా ఎగవేతలో మోసం,బోనస్ లో కూడా రైతులను మోసం చేసింది ప్రభుత్వం అన్నారు.కాంగ్రెస్ పాలనలో రైతన్న బ్రతుకును ఆగం చేస్తుంది. నెలరోజులుగా రైతులు బోనస్ కోసం పడిగాపులు కాస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రేవంత్ రెడ్డి సర్కారుకు రాజకీయ కక్షసాదింపు చర్యలు పై ,పేదోళ్ళ ఇండ్ల కూల్చివేతలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదు అని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, వరంగల్ రైతు డిక్లరేషన్ లో రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతులను ఆదుకోవడంలో విఫలమైంది . రైతులు పండించిన అన్ని పంటలకు బోనస్ చెల్లిస్తామని చెప్పి చివరకు కేవలం సన్న రకాలకు మాత్రమే బోనస్ చెల్లిస్తామని వడ్లు కొనుగోలు చేసి నెల రోజులు గడిచిన రైతులకు ఇప్పటివరకు బోనస్ అందడం లేదు అన్నారు.యాసంగి పంటకాలం ప్రారంభమై రైతు వ్యవసాయం పనులు చేసుకుంటుంటే వారికి పెట్టుబడి సాయం కిందా అందవలసిన రైతు భరోసా కి అనేక షరతులు విధించి రేపు మాపు అంటూ ఆలస్యం చేస్తూనారు. రైతులు వర్షాకాలం పండించిన పంటలను కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం బోనస్ చెల్లిస్తా అని చెప్పి రైతుల వద్ద వడ్లు కొనుగోలు చేసి బోనస్ చెల్లించకుండా మోసం చేస్తుంది.యూరియా కొరతా,కరెంటు కోత,రైతుబారొసా,బోనస్ అందక రైతులను గోసపెడుతున్నారు.వ్యవసాయాన్ని రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నారు, ఇప్పటికైనా రైతులకు చెల్లించాల్సిన బోనస్ తక్షణమే రైతులకు ఇవ్వాలి అదే విధంగా రైతులకు రైతు సహాయం కింద ఇవ్వాల్సిన డబ్బులు కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## పులిగిల్ల ప్రాథమిక పాఠశాలలో కైట్ ఫెస్టివల్ పండుగ వేడుకలు

పరకాల రూరల్ జనవరి 10 మేజర్ న్యూస్: నడికుడ మండలం పులిగిల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో కైట్ ఫెస్టివల్ పండగ ఘనంగా జరుపుకోవడం జరిగింది. ప్రాథమిక పాఠశాల పిల్లల ఆనందోత్సవాలతో కైట్ ఫెస్టివల్ జరుపుకున్నారు, గాలిపటాల వివిధ ఆకారాలు, రంగులు కల అందమైన గాలిపటాలను ఎగుర వేయడం ద్వారా పిల్లలందరూ సంతోషంగా గడపడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంపత్ రెడ్డి మాట్లాడుతూ స్నేహం మరియు కుటుంబం కలిసే ఉండేలా కైట్ ఫెస్టివల్ ప్రోత్సహిస్తుందని చెప్పడం జరిగింది. గాలిపటాలు ఎగరవేయడం అనేది మకర సంక్రాంతికి సంబంధించిన ఒక ఆహ్లాదకరమైన సాంప్రదాయం మరియు ఈ పండుగ సానుకూల సంస్కృతిని స్వాగతిస్తుంది. మరియు ప్రకృతి పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్, కసుబోజుల కవిత, ఆదిలక్ష్మి,



ప్రదీప్ ,రాజేష్, అంగన్వాడి టీచర్లు రాజేశ్వరి మరియు సూరమ్మ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కైట్ ఫెస్టివల్ జరుపుకోవడం జరిగింది

## చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ముగ్గుల పోటీలు






### ముగ్గు మన ప్రాచీన సాంప్రదాయం - అచ్చ సుదర్శన్

పరకాల రూరల్ జనవరి 10 మేజర్ న్యూస్:నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ ముగ్గు అనేది ఇంటి వాకిలి, ఇంటి లోపలా అందంగా అలంకరించు ప్రాచీన కాలం నుండి వస్తున్న భారతీయ సాంప్రదాయం. దీన్ని ఉత్తర భారతదేశంలో రంగోలి అని పిలుస్తారు. ఇవి ముగ్గు పిండితో వేస్తారు. ఇంటి ముందు పేడ నీటితో కళ్ళాపి జల్లి తడిగా ఉండగానే ఈ పిండితో ముగ్గులు వేస్తారు. మన సంస్కృతి, సాంప్రదాయాలకు అనుగుణంగా ముగ్గులను మహిళా మూర్తులు వేయడం జరిగినది. ముగ్గుల పోటీలో పాల్గొన్న తల్లులకు గ్రామపంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ తన సొంత డబ్బుతో మహిళలకు బహుమతులుగా చీరలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా నిగ్గుల శ్రీదేవి బేబీ రాణి వ్యవహరించారు. ప్రథమ బహుమతి ముస్కే స్రవంతి, ద్వితీయ బహుమతి నవీన, తృతీయ బహుమతి గరిడే సోనీ, ఈ బహుమతులను పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు బత్తుల రవీందర్, కంచ రాజకుమార్ ,అంగన్వాడి టీచర్స్ బీముడి లక్ష్మీ, నందిపాటి సంధ్య తల్లులు, స్రవంతి, హారిక, నవీన, అంజలి కోమల ,సోనీ,సుచిత, పాల్గొన్నారు

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్



నర్సంపేట, జనవరి 10, మేజర్ న్యూస్ (సూర్య):లివైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరిపై ఆ వైకుంఠ వాసుడు దివ్య ఆశీస్సులు ఉండాలని ప్రార్థిస్తూ నర్సంపేట వెంకటేశ్వర స్వామి వారిని ఆలయంలో దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్. ఈ సందర్భంగా మాట్లాడుతు ఆ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి కృప నియోజకవర్గ ప్రజలందరూ పై ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నానని , అలాగే దేవాలయ పునర్ నిర్మాణంలో నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవండ్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా నాగరాజు



శాయంపేట, జనవరి 10,( సూర్య న్యూస్) : భారతీయ జనతా పార్టీ జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా కౌన్సిల్ సభ్యునిగా మండల కేంద్రానికి చెందిన కానుగుల నాగరాజు ను నియమించినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంస్థాగత ఎన్నికల అధికారి కడగంచి రమేష్ శు క్రవారం ప్రకటించారు. గతంలో గ్రామ అధ్యక్షునిగా,మండల కోశాధికారిగా రెండుసార్లు, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షునిగా ఆయన చేసిన సేవలను గుర్తించి పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యునిగా ఎన్నిక చేసినట్లు తెలిపారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరి సహకారంతో కృషి చేస్తానని రానున్న స్థానిక ఎన్నికలలో బీజేపీ పార్టీ జెండా ఎగిర వేయడానికి కష్టపడతానని అన్నారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏడు నూతు ల నిషిదర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగపురి రాజమౌళి గౌడ్,పాపన్న, యుగంధర్, చదువు రామచంద్రారెడ్డి, సభ్యత్వ జిల్లా ప్రముఖ జాన్నె మొగిలి, రాష్ట్ర నాయకులు చకిలం రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి,మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ,మాజీ మండల అధ్యక్షులు గడ్డం రమేష్, బీజేవైఎం మాజీ జిల్లా అధ్యక్షులు తాడికొండ మౌనిక రవికిరణ్, సీనియర్ నాయకులు బాసాని విద్యాసాగర్, వనం దేవరాజ్, ఉప్పు రాజు, గంగుల రమణారెడ్డి,కొత్తపల్లి శ్రీకాంత్, మంద సురేష్, లాడే శివ, మామిడి విజయ్, ఎర్ర రాకేష్ రెడ్డి, బూత్ అధ్యక్షులకు తన ఎన్నికకు ప్రత్యక్షంగా,పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు




**-నలభై ఐదు వేల రూపాయలు విలువ గల 1.5కిలో గ్రాముల గంజాయి ,3సెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం**

**-గంజాయి రవాణా చేసిన, వినియోగించిన కఠిన చర్యలు**

**-మహబుబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య**

కురవి క్రైం,జనవరి 10,మేజర్ న్యూస్ (సూర్య ):గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను కురవి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి రూ.45వేల విలువైన 1.5కిలో గ్రాముల గంజాయి, మూడు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చే సుకున్నారు. మహబూబాబాద్ రూరల్ సి ఐ. ఎస్. సర్వయ్య తెలిపిన వివరాల ప్రకారం కురవి మండల కేంద్రములో కురవి -ఖమ్మం ప్రధాన రహదారి లో గల పి హెచ్. సి దగ్గర కురవి ఎస్ ఐ గంద్రాతి సతీష్ తన సిబ్బంది తో వాహన తనిఖీ నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి పోలీస్ వారిని చూసి తప్పించుకొనే ప్రయత్నం చేశాడు. అనుమానం తో అతనిని పట్టుకొని పోలీస్ వారు తనిఖీ చేయగా అతని దగ్గర వున్న బ్యాగ్ లో గంజాయి లభించింది.వెంటనే నిందితుడు కట్ల ఉమేష్ (ఎల్లేశ్వర్), వయస్సు (19 ):కురవి గ్రామం ను విచారించగా , తాను అంగోత్ రాములు, తూర్పు తండా, మాధవపురం చింతూరు వాసి వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపాడు. నిందితుడు ఉమేష్ ద్విచక్ర వాహనం పై చింతూరు నుండి కురవికి గంజాయి తరలించి చిన్న చిన్న పాకెట్స్ గా చేసి కురవి, మహబాద్ లలో విక్రయించుటకు తీసుకొచ్చినట్లు గా విచారణ లో తేలిందని సీఐ సర్వయ్య తెలిపారు. వీరి దగ్గర నుండి 45000వేల రూపాయిల విలువ గల 1.5 కి గ్రాం ల గంజాయిని, ఒక ద్విచక్ర వాహనం, 03 సెల్ ఫోన్స్ స్వాధీన పర్చుకొని కేసు దర్యాప్తు లో భాగంగా నిన్న గురువారం రోజున కట్ల ఉమేష్ ని అరెస్ట్ చేసి రిమాండ్ పంపగా, మరో నిందితుడు అంగోత్ రాములు ని శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించ్చినట్లు సి ఐ సర్వయ్య తెలిపారు . అంగోత్ రాములు పై గతం లో 4 గంజాయి కేసులు ఉన్నట్లు వెల్లడించారు .ఈ తనిఖీ లలో పాల్గొన్న పోలీసు సిబ్బంది ఎస్ ఐ గంద్రాతి సతీష్, ఏ.ఎస్.ఐ. వెంకన్న, హెచ్. సి. వెంకటయ్య, పి. సి.లు బద్రు, నరేష్, హరిబాబు, గణపతిలను సి ఐ సర్వయ్య అభిందించారు.గంజాయి అక్రమ రవాణా చేసిన, తాగిన కఠిన చర్యలు తప్పవనిహెచ్చరించారు.గంజాయి సమాచారం ఉంటే పోలీస్ వారికి తెలియజేయాలని ఆయన అన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు గురువులకు మంచి పేరు తీసుకురావాలి




**-లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి**

**-విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 10,మేజర్ న్యూస్ (సూర్య ):పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాల కు గురువులకు మంచి పేరు తీసుకురావాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డిఅన్నారు.మహబూబాబాద్ లోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని పదవ తరగతి పిల్లల కోసం స్టడీ మెటీరియల్ ని మహబూబాబాద్ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యాళ్ళ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మెటీరియల్ ని ఉపయోగించుకుని అత్యుత్తమ ర్యాంక్ లతో 10/10 గ్రేడ్ సాధించాలన్నారు పాఠశాలకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని, మీభవిష్యత్ కు బంగారుబాటలు వేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ రామసహాయం వెంకట్ రెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి చాడ




అశోక్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, బవిరిశెట్టి రాజేశ్వర రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆరుద్ర వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు గిరిజ, శ్రీవాణి తదితరులు హాజరయ్యారు.

## ఏజెన్సీ విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్ష మెటీరియల్ పంపిణీ చేసిన గూడూరు సిఐ కే బాబురావు






కొత్త గూడ, జనవరి 10 (మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా ఎస్ పి సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గూడూరు సిఐ కే బాబురావు శుక్ర వారంరోజున కొత్తగూడ మండలం ఓటాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలనుమరియు గంగారం మండలం తిరుమలగండి గ్రామ పాఠశాల లను సందర్శించి, ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో నూతన విద్యా విధానాలను సాంకేతికతను అందిపుచ్చుకోలేక, పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా పోటీ పడలేకపోతున్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తూ, సకల సౌకర్యాలు కల్పిస్తూ, పూర్తి ఉచితంగా హాస్టల్ సౌకర్యంతో విద్యనందించే తెలంగాణ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించినట్లయితే ఏజెన్సీ విద్యార్థులకు ఎంతగానో మేలు జరుగుతుందని, మంచి విద్యతో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో మంచిగా స్థిరపడేందుకు దోహదం చేస్తుందన్న ఉద్దేశంతో, గురుకుల విద్యాలయాల ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష మరియు జవహర్ నవోదయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష స్టడీ మెటీరియల్ తో పాటు మోడల్ టెస్ట్ పేపర్ల కు సంబంధించిన బుక్స్ ను విద్యార్థులకు ఉచితంగా అందించడం జరిగింది.

**విద్యార్థులకు పాఠాలు బోధించి, ఆత్మీయ పలకరింపుతో పిల్లల్ని ఉత్సాహపరిచిన సీఐ**

పుస్తకాల పంపిణీ అనంతరం సిఐ బాబురావు విద్యార్థులకు కాసేపు పాఠాలు బోధించి వారిని కొన్ని జనరల్ నాలెడ్జ్ సంబంధించిన ప్రశ్నలు అడిగి, పిల్లలతో మమేకమై ఉత్సాహపరచడం జరిగింది. ఇచ్చిన మెటీరియల్ బాగా చదువుకొని ప్రవేశ పరీక్ష లో మంచి మార్కులు సాధించి గురుకుల విద్యాలయలలో సీటు సంపాదించాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. మీరంతా నిరుపేద కుటుంబ నేపథ్యం కలవారని, మంచిగా చదువుకోవడం వల్ల మాత్రమే మీ యొక్క జీవితాలు ఉన్నతంగా ఉంటాయని, మంచిగా చదివే విద్యార్థులకు మా ప్రోత్సాహం తప్పకుండాఅందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ పాఠశాల, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున పాఠశాలకు, విద్యార్థులకు ఎలాంటి సహాయం కావలసిన అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈకార్యక్రమంలో కొత్తగూడ,ఎస్ ఐ పి కుశ కుమార్, గంగారం ఎస్ ఐ రవికుమార్, ప్రొబెషనరీ ఎస్ ఐ లు,పాఠశాల హెడ్ మాస్టర్, ఏ ,రమాదేవి,బాణోత్ రూప్ సింగ్, వల్లేపు రంజిత్ లు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణ,రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు






వరంగల్ ప్రతినిధి జనవరి9 మేజర్ న్యూస్(సూర్య)వరంగల్ దేశాయిపేట్ సికేఎం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పోలీస్ జాగృతి కళా బృందం తో ఇంతేజర్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల సికిఎం కళాశాల లో మాదక ద్రవ్యాల నియంత్రణ,రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏసిపి నందిరాం నాయక్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ సీకేఎం కళాశాల ఒక గొప్ప చరిత్ర కలిగిన కళాశాల అనిఇందులో ఎంతోమంది విద్య నేర్చుకొని గొప్ప స్థానంలో ఉన్నారని గుర్తు చేశారు.ఇప్పుడు చదువు పై కాకుండా చెడు వ్యసనాలకు బానిస అవుతున్నారని అన్నారు.వరంగల్ నగరంలో ఎవరైనా గంజాయి,డ్రగ్స్, గుట్కా లాంటి మత్తు పదార్థాలు అమ్మిన, సేవించిన వెంటనే 8712584473 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.మత్తు మహమ్మారి ని అందరం కలిసి అణిచివేద్దాం అన్నారు. విద్యార్థులు చదువుకునే వయసు నుండే అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ తమ చుట్టూ ఉన్న వ్యక్తులకు కుటుంబ సభ్యులకు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించాలని సూచించారు.

**రోడ్డు ప్రమాదాలపై అవగాహన**

ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ పూర్తి జీవితాన్ని అనుభవించాలిని అన్నారు.ప్రస్తుతం మన దేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుందని వివరించారు.రోడ్డుపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, నిర్లక్ష్యంగా వాహనం నడుపు వద్దు అని అన్నారు.అలాగే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి తెలుపుతూ పలు అంశాలపై విద్యార్థుల కు వివరించారు. ఈ కార్యక్రమలో సిఐ శుకూర్, ఎస్సైలు కాలేజ్ ప్రిన్స్ పాల్ శశిధర్ రావు అధ్యాపక బృందం,పోలీస్ కానిస్టేబుల్స్,ఆఫీసర్స్, కళాబృందం ఇంచార్జి నాగమణి,విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య,పూల్ సింగ్, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి,కాలేజ్ స్టూడెంట్స్, హై స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులతో రాజ్ కుమార్ స్టెప్పులు



గీసుగొండ జనవరి10 మేజర్ న్యూస్ (సూర్య) గత రెండు రోజులుగా గీసుగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో రాష్ట్రస్థాయి సీనియర్స్ ఖోఖో పోటీలు ఉదయం,రాత్రి వేళలో జరుగుతున్న విషయం తెల్సిందే.రాత్రి విరామ సమయంలో క్రీడాకారులను ఉత్తేజపరచడానికి డిజె సాంగ్స్ పెట్టి క్రీడాకారులతో కాంగ్రెస్ జిల్లా నాయకులు,టోర్నమెంట్ ఛైర్మెన్ వీరగోని రాజ్ కుమార్ నృత్యాలు చేశారు. క్రీడాకారులు సైతం ఉత్సాహంగా డీజే పాటలకు డ్యాన్సులు చేస్తూ అలరించారు.

### పాఠశాలల్లో ముందుగానే మొదలైనముగ్గుల పోటీలు

### విద్యార్థులతో సరదాగా సంక్రాంతి సంబరాలు



నెల్లికుదురు జనవరి 10 మేజర్ న్యూస్(సూర్య) తెలుగు సంస్కృతిసంప్రదాయాలలో సంక్రాంతి పండుగకు ప్రత్యేక స్థానంఉందని,విద్యార్థులతో కలిసి సంక్రాంతి సంబరాలుఅంబరాన్నట్టాయని మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అన్నారు.శుక్రవారం మండలంలోని వావిలాల ప్రాథమికోన్నత పాఠశాలలో మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో,ప్రగతి పబ్లిక్ స్కూల్లో ప్రధానోపాధ్యాయులు అడుప కరుణాకర్,గొట్టుముక్కులవనిత ఆది రెడ్డిలఆధ్వర్యంలో బాలికలకు ముగ్గుల పోటీలు బాలురకుపతంగుల పోటీలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూవిద్యార్థులుచదువుతోపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలోపాల్గొనడానికి ఉత్సాహం కనబరుస్తున్నారనిఅన్నారు. సంక్రాంతి పండుగ సంబరాలుఎటువంటి ఆటంకాలు లేకుండా సంతోషంగా గడిపి తిరిగి పాఠశాలలకు రావాలని తగు జాగ్రత్తలుసూచించారు.ఈ కార్యక్రమంలో ఆదర్శం పాఠశాలల ఉపాధ్యాయులుచంద్రశేఖర్,కస్పూల్ వరా,సంతోష్, నవీన్,రజిని, ప్రవీణ్ కుమార్,అంగన్వాడి కార్యకర్తలురాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 118 మంది కన్నె స్వాముల శబరి యాత్ర



కేసముద్రం,జనవరి 10, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం స్టేషన్ కు చెందిన చింత నాగేశ్వర రావు ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని 118 మంది అయ్యప్ప దీక్ష చేపట్టిన కన్నె స్వాములు, 13 మంది గురు స్వాములను శబరి యాత్ర కు శుక్రవారం తరలివెళ్లారు.కేసముద్రం శ్రీధర్మశాస్త అయ్యప్ప దేవాలయంలో పలువురు అయ్యప్ప స్వాములకు ఇరుముడి ధరింపజేసి శబరిమల కు బయలు దేరారు. రాష్ట్రంలోనే తొలిసారిగా కేసముద్రం ప్రాంతం నుండి 118 మందిని శబరిమల యాత్రకు వెళ్ళడం విశేషం. ఈ కార్యక్రమంలో అయ్యప్ప అన్నదాన సేవా సొసైటీ బాధ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం




### తక్షణమే రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలి

### విద్యా రంగ సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

### మంద శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి



హన్మకొండ ప్రతినిధి, జనవరి 10, మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం రోజున నగరంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు అనేకమైన సమస్యలతోటి ఇబ్బందులు పడుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర అవుతున్న కూడా ఇప్పటివరకు రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 7200 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్లో ఉన్నాయన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు అంతే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు ప్రభుత్వం అధికారులు రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి, అధికారులు స్పందించి రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గణేష్, అజయ్, రాహుల్, మల్లేష్, సందీప్, ప్రణయ్, రాజ్ కుమార్, రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం రోడ్డు ప్రమాదాలు అరికడదాం





మహబూబాబాద్ టౌన్, జనవరి 10, మేజర్ న్యూస్(సూర్య):రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని గీతాంజలి స్కూల్ విద్యార్థులకు కు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, వెంకట్ రెడ్డి, అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా బిఎన్ఆర్ కేఎస్ కార్యాలయ ప్రారంభోత్సవం

## సంక్రాంతి సంబరాలలో ముగ్గుల పోటీలు

### ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మాతృవందనం తల్లి దీవెన



నెల్లికుదురు జనవరి 10 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని శ్రీరామగిరిఎంపీ యుపిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సాయిలు ఆధ్వర్యంలో శుక్రవారంముగ్గుల పోటీలు పాఠశాల విద్యార్థుల తల్లులకునిర్వహించి,మాతృ వందనం తల్లి దీవెన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగావిద్యాశాఖ అధికారి రాందాస్,అమ్మఆదర్శపాఠశాలకమిటి చైర్మన్ రజితపాల్గొని విజేతలకుపట్టు చీరలు బహుమతులుగా అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూవిద్యార్థులు చదువుతోపాటుగా సంస్కృతి సాంప్రదాయాలుఅలవర్చుకోవాలని,తల్లిదండ్రులకు మించిన దైవం లేదనివిద్యార్థులకు తెలియచెప్పేక్రమంలోమాతృవందనంకార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు.ముగ్గుల పోటీలలో ప్రథమ విజేతగాపల్లె మౌనిక,ద్వితీయ విజేతగా శీలంసంధ్య పిలిచి బహుమతులు అందుకున్నారని తెలిపారు.కార్యక్రమంలోగ్రామ పెద్దలు కళాధర్రాజు,యాదగిరి,విలియమ్స్,భాగ్యమ్మ,కవిత,శ్రీనివాస్,సుధాకర్,మాధ ఎరి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలలో ఘనంగా క్రీడోత్సవాలు యువసేన యూత్ అసోసియేషన్



నెల్లికుదురు జనవరి 10 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామానికి చెందినయువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం క్రీడా పోటీలను గ్రామ పంచాయతీ కార్యదర్శి మురళిచేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూప్రతి సంవత్సరం సంక్రాంతిపండుగ సందర్భంగా పోటీలు నిర్వహిస్తామని,అదేవిధంగా ఈఏడాది కూడాక్రికెట్, కబడ్డీ,క్యారం ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు,ప్రోత్సాహక దాతలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.










### ముఖ్య అతిథులుగా వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న

### కార్మికుల ఐక్యతకు సంఘ బలోపేతానికి కార్యాలయాలు అవసరం

వరంగల్ ప్రతినిధి జనవరి10 మేజర్ న్యూస్ (సూర్య)కార్మికుల మధ్య ఐక్యతను పెంపొందించడానికి కార్మిక సంఘ బలోపేతానికి కమిటీ కార్యాలయాలు లేదా వేదికలు ముఖ్య పాత్ర పోషిస్తాయని కార్మిక సంఘం నాయకులు కామల్ల ఐలన్న అన్నారు. వరంగల్ జిల్లా బి ఎన్ ఆర్ కె ఎస్ అధ్యక్షులు చిలువర రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా కార్యాలయ నూతన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే ఆలీ, రాష్ట్ర కోశాధికారి తాటికొండ మధు,రాష్ట్ర ప్రచార కార్యదర్శి,వరంగల్ ఇంచార్జీ వేములకొండ సంపత్, జనగాం జిల్లా అధ్యక్షులు వాతల యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే ఫోటోలకు నమస్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం స్థాపించినప్పుడు ఒక్కడినే నని ఇప్పుడు ప్రతి జిల్లాలో, ప్రతి మండలాల్లో ఇలా సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం బి.ఎన్.ఆర్.కె.ఎస్ సంఘ నిబద్ధతకు,నియమాలకు నిదర్శనం అని ఐలన్న అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లోంగకుండా,ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా రాష్ట్రంలో నికార్సైన నిజాయితీగా నడుస్తున్న బిఎన్ఆర్ కేఎస్ సంఘానికి సహకరిస్తున్న కార్మిక నాయకులకు, సంఘంలో చేరుతున్న కార్మికులకు ఎల్లప్పుడూ సంఘం సంఘాధినాయకత్వం అండగా ఉంటుందని అన్నారు. అలాగే వచ్చే నెల మూడవ తారీకున కార్మికుల సమస్యలపై జరుగుతున్న మహా ధర్నాకు ప్రతి ఒక్కరు హాజరు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర కార్మిక నాయకులు మాట్లాడుతూ కార్మికులు పడుతున్న కష్టాలకు నష్టాలకు బిఎన్ఆర్ కేస్ ఎల్లప్పుడూ ఉంటుందని వారి సమస్యల కోసం ఎక్కడైనా పోరాటం చేస్తుంది అని అన్నారు. కార్యక్రమానంతరం కార్మిక సంఘం ప్రారంభోత్సవానికి వచ్చిన ఐలన్నకు రాష్ట్ర నాయకులు సహకరించిన వరంగల్ జిల్లా ఇన్చార్జి వేములకొండ సంపత్ కు వరంగల్ జిల్లా అధ్యక్షులు రాజేందర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంబాడి నరసింహస్వామి,ఎండి జావేద్,సూర పాపాయ్య,రమేష్ పటేల్,ఎండి సాదిక్ మహమ్మద్ గౌస్, ఎమ్మార్పీఎస్ నాయకులు మోహన్,రాజు,వి వెంకన్న చిలువేరు శివకుమార్,ఎస్ కె తాజ్,ఫయాజ్,చిలువేరు స్వామి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.